## పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించాలి




16లో.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల


బుధవారం 26, ఫిబ్రవరి 2025 16 పేజీలు


# నేడే జంగమయ్య జాతర



- జాతరకు తరలి వచ్చిన లక్షలాది మంది భక్తులు
- శివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు
- టిటిడి ఆధ్వర్యంలో పట్టువస్త్రాల సమర్పణ
- బస్టాండ్ నుంచి ఆలయం వరకు భక్తులకు ఉచిత బస్సులు

2 లో..



వేములవాడ, ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో నేడు మహాశివరాత్రి జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉదయం 12గంటల నుంచి మూడు గంటల వరకు పట్టణ ప్రజలకు దర్శనానికి అనుమతిస్తారు. 3గంటల 30 నిమిషాల నుంచి 4గంటల వరకు ఆలయ శుద్ధి, మంగళవాయిద్యాలు, 4గంటల నుంచి 4 గంటల25 నిమిషాల వరకు ఆలయంలో సుప్రభాత సేవ, తదనంతరం 4:25 నిమిషాల నుంచి 6 గంటల వరకు ప్రాతఃకాల పూజ, తర్వాత అనువంశిక అర్చకులకు దర్శనానికి అనుమతిస్తారు. ఉదయం 7గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే పట్టువస్త్రాలు సమర్పిస్తారు.సాయంత్రం 4 గంటలకు శివ దీక్ష మాలధారణ వేసుకున్న స్వాములకు దర్శనాలకు అనుమతిస్తారు. సాయంత్రం 6గంటల 5 నిమిషాలకు ఆలయంలోని కల్యాణ మండపంలో 365 మట్టి ప్రమిదలతో 11 మంది అర్చకులచే వైభవంగా మహా లింగార్చన గావిస్తారు.

## మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

హిందూ ముస్లిం పేరు చెప్పి బిజెపి ఓట్లడుగుతుంది

బిజెపి,బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం

టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



2 లో..

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దిగజారుడు మాటలు మాట్లాడితే, కరీంనగర్ పార్లమెంటు నియోజవర్గ ఓటర్లు బాధపడుతున్నారని టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. బీసీ బిడ్డ గా బండి సంజయ్ కి కేంద్రంలో స్థానం రావడం సంతోషంగా ఉందన్నారు.కానీ ప్రతి అంశంలో భారతదేశాన్ని పాకిస్తాన్ ను,హిందువు ముస్లిం లను ముడిపెట్టడం సరికాదని హితవు పలికారు. ప్రతి ఎన్నికల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టడం బండి సంజయ్ కి అలవాటు అయిందన్నారు.

## 27న జరిగే పోలింగ్‌లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడిస్తాం



16లో..

కరీంనగర్,ప్రభాతవార్త: ఇటీవలే జరిగిన ఇండియా, పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్ లో ఇండియా గెలిచింది,బీజేపీది ఇండియా జట్టు అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. పాకిస్తాన్ గెలిస్తే సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్ ది పాకిస్తాన్ జట్టు అని తెలిపారు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్ లోనూ గెలుపు బీజేపీదే అన్నారు. పాకిస్తాన్ ను చిత్తు చేసి తీరుతాం అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా?

ముస్లింలను బిసిల్లో కలిపితే ఊరుకునే ప్రసక్తే లేదు

పోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది

తెలంగాణ రెవిన్యూలో హైదరాబాద్ వాటా అత్యధికం

ఉద్యోగాల కల్పన, నిధుల ఖర్చుపై బహిరంగ చర్చకు సిద్ధమా

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

# మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

## హిందూ ముస్లిం పేరు చెప్పి బిజెపి ఓట్లడుగుతుంది

## బిజెపి,బిఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం

## టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త;

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దిగజారుడు మాటలు మాట్లాడితే,కరీంనగర్ పార్లమెంటు నియోజవర్గ ఓటర్లు బాధపడుతున్నారని టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో టిపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. బీసీ బిడ్డ గా బండి సంజయ్ కి కేంద్రంలో స్థానం రావడం సంతోషంగా ఉందన్నారు.కానీ ప్రతి అంశంలో భారతదేశాన్ని పాకిస్తాన్ ను,హిందువు ముస్లిం లను ముడిపెట్టడం సరికాదని హితవు పలికారు. ప్రతి ఎన్నికల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టడం బండి సంజయ్ కి అలవాటు అయిందన్నారు. దుబాయ్ లో ఇండియా పాకిస్తాన్ మ్యాచ్ లో భారత్ గెలిచింది ఆది హర్షించదగ్గ విషయమన్నారు.అదేదో బీజేపీ గెలిపించినట్టు క్రికెట్ అంశాన్ని రాజకీయాలకు ముడిపెట్టడం సిగ్గుచేటన్నారు. పట్టభద్రుల ఎన్నికలు రాష్ట్ర స్థితిగతులు ,రాష్ట్ర అంశాలను అవగాహనతో ఓటు వేసే అంశం అని తెలిపారు. బీజేపీ, బిఆర్ఎస్ పదేళ్లుగా చీకటి లోపాయికారి ఒప్పందం మరోసారి బయటపడిందన్నారు. ఎన్నికల్లో అభ్యర్థిని పెట్టకుండా బీజేపీ కి పరోక్షంగా బిఆర్ యస్ మద్దతుగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి నిజామాబాద్ ,కరీంనగర్ లో జరిగిన సమావేశాలు విజయవంతం కావడంతో దిమ్మతిరిగి అలా మాట్లాడుతున్నారన్నారు. ఎంతమంది కలిసిన ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డి గెలుపు ఆపలేరన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో తీసుకుంటున్న అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు,బిజెపి పది సంవత్సరాల్లో చేసిన దానిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు.రాష్ట్రంలో ఒక సంవత్సర కాలంలో 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.మీరు 10 ఏళ్లలో 50 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదన్నారు. ఇంకా ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తున్నమని చెప్పారు.పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలన్నారు. కేటీఆర్ ఫార్ములా ఈ రేసు అవినీతి పై అంశం పై బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇవ్వలేదు అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఫోన్ ట్యాపింగ్ ఎంత తీవ్రమైన నేరం,కేంద్ర ప్రభుత్వం లో మంత్రిగా ఉన్నా మీకు తెలియదా అని ప్రశ్నించారు.. ఎందుకు సీబీఐ విచారణ వేయలేదు,పోలీస్ అధికారులను తప్పించడానికి ఎవరు చూస్తున్నారని ఆన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పరిమితి తెలియదా,విదేశాల్లో ఉన్న పోలీసులను ఎందుకు వెనక్కి తెప్పించడం లేదన్నారు.స్వతంత్ర భారతదేశంలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కుల గణన సర్వే చేశామన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ఆఫీసియల్ కాదు, ఆది ఒక్క రోజులో చేసిన తప్పుల తడక అని వివరించారు. కేటీఆర్ 51 శాతం చూపించారు,నాలుగు కేటగిరి లు చూపించారన్నారు. బిఆర్ఎస్ 56 శాతం బీసీ లు చూపెట్టిందన్నారు. బండి సంజయ్ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారన్నారు.

మిగిలిన 3.1 శాతం కుటుంబాలు కూడా సర్వే చేస్తున్నామని చెప్పారు. కేసీఆర్,కేటీఆర్ హరీష్ రావు లాంటి వారికి కూడా 28 వరకు అవకాశం ఇస్తున్నామని తెలిపారు. బండి సంజయ్ కేంద్ర మంత్రి గా ఉండి మాట్లాడుతున్న వాటికి ఖండిస్తున్నామని తెలిపారు. గుజరాత్ గురించి మాట్లాడే బండి సంజయ్ తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడరు ఎందుకు ఆన్నారు. బండి సంజయ్,కిషన్ రెడ్డి కేంద్రం నుండి రావాల్సిన నిధులు ,మెట్రో రైల్ నిధులు , ఫోర్త్ సిటీ అంశం తదితర వాటిపై ఎప్పుడైనా నిధులు అడిగారా, బడ్జెట్ లో అన్యాయం జరుగుతుంటే ఒక్కసారైనా మాట్లాడారా...? ఈరోజు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని నిలదీశారు. కరీంనగర్ కోసం ఏం చేశారు.. జిల్లా అభివృద్ధి కూడా పట్టదన్నారు.అడుగడుగున మత రాజకీయాలు చేస్తూ ఓట్లు అడగడమేనా బిజెపి పని అని అన్నారు. బండి సంజయ్,కిషన్ రెడ్డి లు రాష్ట్ర అభివృద్ధిలో మీ పాత్ర ఏంటి అని ప్రశ్నించారు. కుల సర్వే పై మీ అభిప్రాయం ఏంటి అని అడిగారు. దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా కుల సర్వే చేసి విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్తుంటే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. 9 వ షెడ్యూల్ లో చేరుస్తామని ప్రధాని నీ ఒప్పించి 42 శాతం రిజర్వేషన్లకు తెస్తామని బీజేపీ నేతలు ఎందుకు చెప్తలేరన్నారు.బీసీ ను అధ్యక్ష పదవి నుండి తొలగించి కిషన్ రెడ్డి నీ చేస్తే బీసీ లకు అన్యాయం జరగలేదా అని అడిగారు.వాటిపై బీజేపీ ఎందుకు సమాధానం చెప్పలేదన్నారు.రెడ్డి ముఖ్యమంత్రి అయిన బీసీ కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధం చేస్తుండడం హర్షించదగినదా కదా అని అడిగారు... బీసీ లను అణగదొక్కుతున్న బీజేపీ కి ఓటేస్తారా...? బీసీ లకు సర్వం చేస్తున్న కాంగ్రెస్ కి ఓటేస్తారా పట్టభద్రులు ఆలోచించాలిసోషల్ మీడియా ను అనైతికంగా అబద్ధపు ప్రచారానికి ,వీడియోలను మార్ఫింగ్ చేయడానికి బీజేపీ విచ్చలవిడగ వాడుతుందన్నారు. ప్రజలు గమనించాలన్నారు. బిఆర్ యస్ అభ్యర్థిని ఎందుకు పెట్టలేదు పట్టభద్రులు గమనించాలి.. ఎవరికి సహాయానికి చేయడానికి అభ్యర్థిని పెట్టలేదన్నారు. అభివృద్ధి పథంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయాణిస్తున్న సమయంలో జరుగుతున్న ఎన్నిక ఏడున్నర లక్షల కోట్ల అప్పులు చేసిన తరువాత ఆర్థిక విధ్వంసం చేసిన గాడిలో పెడుతూ కార్యక్రమాలు చేస్తున్నాంపట్టభద్రులు ఆలోచించి ఓటు వేయాలన్నారు.అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ తక్కువగా ఉన్న బిజెపి పెట్రోల్ ధరలు తగ్గించలేదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి,మోదీ ప్రభుత్వం బీదవాళ్లకి ఏం న్యాయం చేశారన్నారు. 11 సంవత్సరాలుగా ఏం చేశారో చెప్పక మళ్ళీ రాముడి పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు.మేము ఎప్పుడూ దేవుడి పేరు చెప్పి ఓట్లు అడగలేదన్నారు. శ్రీరామ చంద్రుడు బీజేపీ పార్టీని ప్రారంభించినట్లు చేస్తున్నారన్నారు. ఈ దేశానికి మీరు ఏం అభివృద్ధి చేశారన్నారు. రూపాయి విలువ ఎందుకు పడిపోయింది,డాలర్ ఎందుకు ఆకాశాన్ని అంటుతుందన్నారు. హిందూ ముస్లిం పేరు లేనిది మీరు ఎన్నికలకు పోవడం లేదన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో దేవుడిని తీసుకొచ్చి ఓట్లు అడిగే పద్ధతి బాగాలేదన్నారు. పట్టభద్రుల ఎన్నిక అందులో దేవుడి ప్రస్తావన రాకూడదన్నారు. క్రికెట్ కి ఎన్నికలకు ఏం సంబంధం దిగజారుడు రాజకీయాలు బండి సంజయ్ మానుకోవాలన్నారు. బిజెపి ఎన్ని చేసిన గెలవలేరన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లోపు మీ అందరితో శెభాష్ అనిపించేలా కాంగ్రెస్ ప్రయాణం ఉంటుందన్నారు. ప్రెస్ మీట్ లో మంత్రి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,కాంగ్రెస్ ముఖ్య నేతలు,నాయకులు పాల్గొన్నారు...

# నేడే జంగమయ్య జాతర





మొదటి పేజి తరువాయి..

11:35 నిమిషాలకు లింగోద్భవ కాలం నందు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. తర్వాత భక్తులకు నిరంతరం దర్శనాన్ని కల్పిస్తారు.

### భారీగా తరలి వచ్చిన భక్తులు...

మహాశివరాత్రి సందర్భంగా రాజరాజేశ్వర క్షేత్రానికి ఒక రోజు ముందే భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆలయ గుడి చెరువు ప్రాంగణంలో చలువ పందిళ్లు వేశారు. వసతి గదులను అందుబాటులో ఉంచారు. రాజన్న భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి.

### భక్తుల కోసం బస్టాండ్ నుంచి ఆలయం వరకు ఉచిత బస్సులు...

శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ ఆధ్వర్యంలో బస్టాండ్ నుంచి రాజన్న ఆలయం వరకు ఉచిత బస్సులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం పద్నాలుగు ఉచిత బస్సులను నిరంతరం అందుబాటులో ఉంచుతారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా బస్సులను అలంకరించారు. భక్తులు ఉచిత బస్సులను వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# 27న జరిగే పోలింగ్‌లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడిస్తాం

మొదటి పేజి తరువాయి..

తెలంగాణ సహా ఏ గ్రామానికి, ఏ మున్సిపాలిటీ, కార్పొరేషన్ కు కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్రం ఎంత ఖర్చు చేసిందనే వివరాలపై లెక్కా పత్రంతో సహా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని స్పష్టం చేశారు. తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విషయాన్ని గుర్తు చేశారు. మంగళవారం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రస్థాయిలో సంజయ్ ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇండియా టీం, పాకిస్తాన్ టీం మధ్య మ్యాచ్ జరగబోతోంది,ఇండియా గెలవాలనుకుంటే బీజేపీకి ఓటేయండన్నారు.పాకిస్తాన్ గెలవాలనుకుంటే కాంగ్రెస్ కు ఓటేయండి, బీజేపీ గెలిస్తే పట్టభద్రుల, టీచర్ల ఆకాంక్షలను నెరవేరుస్తామన్నారు. కుల గణనకు మేం వ్యతిరేకం కానేకాదన్నారు.బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తెలంగాణలోనూ ఎప్పటి నుండో దూదేకుల కులాలకు రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి, మేం ఏనాడూ అభ్యంతర పెట్టలేదన్నారు. కానీ 12.5 శాతం జనాభా ఉన్న ముస్లిం జనాభాలో 8.8 శాతం మందిని బీసీల్లో కలుపుతామంటే ఎందుకు ఒప్పుకుంటామన్నారు.నూటికి 88 మందికిపైగా ముస్లింలను బీసీల్లో కలిపి నిజమైన బీసీల పొట్టకొడతారా అని అడిగారు. ముస్లింలందరినీ బీసీల్లో చేర్చి బిల్లు పంపితే ఎందుకు ఆమోదించాలి? 60 లక్షల మంది బీసీల జనాభా ఎట్లా తగ్గిందో సమాధానం చెప్పాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 56 శాతం జనాభా ఉందని నాటి మంత్రులు కేటీఆర్, హరీష్ అసెంబ్లీలో చెబితే ఎందుకు అభ్యంతరం చెప్పలేదన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో పిటిషన్ వేసి సీబీఐ విచారణ జరిపించాలని కోరితే ప్రభుత్వం ఒప్పుకోని విషయం నిజం కాదా అని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోయారు, వాళ్లను అరెస్ట్ చేయకుండా పారిపోయేలా చేసిందే కాంగ్రెస్ ఆన్నారు. మీరు విదేశాలకు పంపిస్తే,మేం పట్టుకురావాలా? కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని పోలీసులు చెప్పిన తరువాత కూడా ఆయనకు కనీసం నోటీసు కూడా ఎందుకియ్యలే అని ప్రశ్నించారు.కేసీఆర్ కుటుంబాన్ని టచ్ చేసే సాహసం కూడా చేయలేని అసమర్థులు కాంగ్రెస్ వాళ్లు అని విమర్శించారు.ఫాంహౌజ్ డ్రగ్స్ లో కేటీఆర్ ఉన్నాడని చెప్పింది రేవంత్ రెడ్డే కదా, విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదిక ఇచ్చి 3 నెలలైనా ఇంతవరకు ఎందుకు బయటపెట్టలేదన్నారు. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ వల్లే ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగమైందని సీఎం హోదాలో రేవంత్ రెడ్డే చెప్పారన్నారు. ఎందుకు అరెస్ట్ చేయలేదు?. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏడాదిగా విచారణ కమిషన్ గడువును పొడిగిస్తున్నారే తప్ప కేసీఆర్ ను ఎందుకు విచారించలేదన్నారు. మీరు విచారణ చేస్తూ కేంద్రం ఎందుకు పట్టుకురావడం లేదంటే ఏమనాలి?. మీకు దమ్ముంటే సీబీఐ విచారణ కోరండి అని అన్నారు.కేసును సీబీఐకి అప్పగించండి, దోషులందరినీ అరెస్ట్ చేసి బొక్కలో వేస్తామన్నారు.

యమునా, గంగా, సబర్మతి ప్రక్షాళనకు అతి తక్కువ ఖర్చుతో చేశారన్నారు. మరి కాంగ్రెస్ అగ్రనేత అల్లుడి కోసం రూ.15 వేల కోట్ల ఖర్చయ్యే మూసీ ప్రక్షాళనను రూ.1.5 లక్షలకు పెంచి కమీషన్లు దొబ్బాలనుకుంటే కేంద్రం ఎందుకు సహకరించాలన్నారు.

తెలంగాణ నుండి రూపాయి వెళితే 42 పైసలే కేంద్రం ఇస్తోందన్నారు.బీహార్, యూపీలకు ఎక్కువ ఇస్తున్నారని చెప్పడమేంది, వెనుకబాటు ఆధారంగా కేంద్రం ఆయా రాష్ట్రాలకు నిధులను పంపిణీ చేస్తున్న విషయం మీకు తెలియదా, లేక తెలిసి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టాలనుకుంటున్నారా అని అన్నారు. తెలంగాణ రెవిన్యూలో అత్యధిక షేర్ హైదరాబాద్ దే,కానీ ఆదిలాబాద్, ములుగు వంటి వెనుకబడిన జిల్లాలకు అధిక నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తోంది? అట్లని హైదరాబాద్ కు అన్యాయం చేసిందని అనుకోవాలా అని ప్రశ్నించారు.

యూపీఏ 10 ఏళ్ల పాలనలో 2.94 కోట్ల ఉద్యోగాలను మాత్రమే సృష్టించిందన్నారు.మోదీ 10 పాలనలో 17 కోట్ల 19 లక్షల ఉద్యోగాలను సృష్టించింది నిజం కాదా? ఆన్నారు.రెండేళ్లలోనే రోజ్ గార్ మేళా పేరుతో 9 లక్షల 25 వేల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. రాష్ట్రంలో ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తానన్నవ్,ఎటు పోయిందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో కేంద్రం ఏం చేసింది? రాష్ట్రం ఏం చేసిందనే విషయంపై గ్రామాల వారీగా లెక్కలతో సహా చర్చకు సిద్ధమన్నారు.మేం సవాల్ చేస్తే సీఎం తోకముడిచారని ఎద్దేవా చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల క్రికెట్ మ్యాచ్ లో బీఆర్ఎస్ జట్టే లేదు,ఆ టీంకు సభ్యులే లేక మ్యాచ్ నుండి వైదొలగిందన్నారు.

వరి వేస్తే ఉరేనని కేసీఆర్ అంటే,రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి కూడా వరి వేయొద్దు వేస్తే నష్టపోతారని రైతులను హెచ్చరిస్తున్నారు మీకు, బీఆర్ఎస్ పాలనకు తేడా ఏముందన్నారు.ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు పడ్డా నీటి కటకట



ఎందుకొచ్చింది? మీ అసమర్థత, పొరుగు రాష్ట్రానికి నీటిని దోచిపెట్టడంవల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. ప్రధాని మోదీని పెద్ద బీసీ, నన్ను చిన్న బీసీ అంటూ బీసీ సమాజాన్ని అవమానిస్తవా? మోదీ బీసీయే కాదని చెప్పిన ముఖ్యమంత్రే ఇయాళ పెద్ద బీసీ అంటున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు వస్తుంటే రూ.4 వేల నిరుద్యోగ భృతి, 2 లక్షల ఉద్యోగాల భర్తీ, ఉద్యోగులకు డీఏలు, జీపీఎఫ్ సొమ్ము, రిటైర్డ్ బెన్ ఫిట్స్, ఫీజు రీయంబర్స్ బకాయిలపై ప్రకటన చేస్తారని ఆశపడ్డ పట్టభద్రులు, ఉద్యోగులను నిరాశకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురి చేశారన్నారు.ఉద్యోగులకు ప్రతినెలా జీతం ఇవ్వడం ప్రభుత్వం బాధ్యత,వాళ్లు పనిచేస్తేనే జీతాలిస్తున్నవ్ కదా ఏదో బిచ్చమేస్తున్నట్లు మాట్లాడతారా అని విమర్శించారు.. 6 గ్యారంటీలు సహా మేనిఫెస్టో హామీలన్నీ అమలు చేశారని భావిస్తే,ఆ పార్టీకే ఓటేయండన్నారు.

సమస్యలపై నిరంతరం పోరాడుతూ సర్కార్ మెడలు వంచేది బీజేపీయే అనుకుంటే మాకు మద్దతివ్వండన్నారు. మీకు ఏ కష్టమొచ్చినా బీజేపీ అండగా ఉంటుందన్నారు.ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిల ఇప్పించేలా మీ తరపున కొట్లాడుతోంది బీజేపీ పార్టీ అని తెలిపారు.

కాంగ్రెస్ కు ఎందుకు ఓటేయాలి? 14 నెలల్లో మీరు ఒరగబెట్టిందేమిటి? 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయనందుకా? నిరుద్యోగ భృతి ఇవ్వనందుకా? మహిళలకు నెలనెలా రూ.2500లు ఇవ్వనందుకా? తులం బంగారం, స్కూటీ ఇవ్వనందుకా? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా? 20 లక్షల మందికి రుణమాఫీ ఎగ్గొట్టినందుకా? విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు ఇవ్వనందుకా? ఉద్యోగ, ఉపాధ్యాయులకు 5 డీఏలియ్యనందుకా? పెన్షన్ పైసలు ఇయ్యనందుకా? దాచుకున్న జీపీఎఫ్ పైసలను కూడా ఇయ్యనందుకా? ఆఖరికి రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్ ఇవ్వకుండా ఉద్యోగులను రోడ్డున పడేస్తున్నందుకు మీకు ఓటేయాలా? అని ప్రశ్నించారు.బీజేపీకి ఓటేస్తే ప్రతిరోజు మీ పక్షాన కొట్లాడతాం,ప్రభుత్వ మెడలు వంచి మీ సమస్యలను పరిష్కరించేలా చేస్తామన్నారు. కాంగ్రెస్ 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా అని ప్రశ్నించారు....

# డ్యామిట్.. దోపిడి కథ అడ్డం తిరిగింది..

-కన్న కొడుకు.. కోడలు.. దోపిడికి సూత్రదారులు, పాత్రదారులు..

-24గంటల్లో 70 తులాల బంగారం.. లక్ష 50వేల నగదు స్వాధీనం

-అయిదుగురిపై కేసు నమోదు.

-పోలీసుల పనితీరును శభాష్.. అంటున్న ప్రజలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి ప్రతాపవాడలో దొంగలు ఇంట్లోకి చొరబడి 70 తులాల బంగారం, 7లక్షల నగదు దోచుకెళ్లిన సంఘటన కరీంనగర్ జిల్లాను భయకంపితులను చేసింది. ఈ దోపిడిని ప్రిస్టేజ్‌గా తీసుకున్న హుజురాబాద్ ఎసిపి సిహెచ్ శ్రీనివాస్‌జీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి తిరుమల్‌గౌడ్, పోలీసు బృందం జాగిలాలు ఇచ్చిన క్లూతో 24గంటల వ్యవధిలోనే ఇంత పెద్ద దోపిడిని చేదించడంతో, ఆ ఇంటి దొంగలు కొడుకు, కోడలు మరో ముగ్గురు బయటి వారు కావడంతో, డ్యామిట్ దోపిడి కథ అడ్డం తిరిగింది. నిందితులు 24గంటల్లోనే కటకటలాపాలు కావడంతో, హుజురాబాద్ ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం పోలీసుల పనితీరును శభాష్ అంటున్నారు. ఈ సంఘటన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం సాయంత్రం హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ఎసిపి శ్రీనివాస్‌జీ నిందితులను హాజరుపర్చి, నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో అనేక ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోలీస్ స్టేషన్‌లో ఎసిపి శ్రీనివాస్‌జీ మాట్లాడుతూ రాఘవరెడ్డి-వినోదల కన్న కొడుకు నాగరాజు, ఆయన భార్య శాలిని ఇరువురు కలిసి, అమెరికా నుండి నాగరాజు సొదరి వారం రోజుల క్రితమే రావడం, ఆమె వద్ద కొంత బంగారం కనిపించడం, ఇంటిలో అప్పటికే తల్లిదండ్రుల వద్ద ఉన్న బంగారం, నగదుపై కొడుకు, కోడలు ఆ ఆస్తిని కాజేయాలనే పథకం రూపొందించుకుని, బయటి నుండి మరో ముగ్గరు సుపారీలను మాట్లాడుకుని, ఆదివారం రాత్రి ఇంట్లోకి చొరబడి, తల్లిదండ్రిపై దాడి చేసి, గాయపర్చి దోచుకున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు ఎసిపి శ్రీనివాస్‌జీ తెలిపారు. రాఘవరెడ్డికి ఇద్దరు కుమారులు ఉన్నారని, వారిలో పెద్దకుమారుడు ఉన్నారని, వారిలో పెద్ద కుమారుడు నాగరాజు, ఆయన భార్య శాలిని కలిసి, బంగారం, నగదును కాజేసుందుకు పథకం పన్ని, వారు నిర్వహించే హోటల్‌లో పనిచేసే సమీర్, సహాయం కోరాడు. అమీర్ అంగీకరించకపోవడంతో, మరో పథకాన్ని అమలు చేయాలనుకున్న నాగరాజు, అమీర్‌కు బంధువైన వరంగల్ జిల్లా మల్కాపూర్‌కు చెందిన సమీర్‌ని ఈ దొంగతనం చేయాలని కోరడంతో, సమీర్ కూడా సరే అని చెప్పి, సమీర్ స్నేహితులైన మున్నా, కృష్ణలను కలుపుకుని ఒక సుఫారీ ఒప్పందం మాట్లాడుకున్నారు. అదే సమయంలో మద్యం తాగేందుకు నాగరాజు అమీర్‌కు డబ్బులు ఇచ్చి మద్యం తీసుకురమ్మని చెప్పగా.. అమీర్ వెళ్లి తీసుకువచ్చినట్లు ఎసిపి వివరించారు. మద్యం తాగిన అనంతరం పథకం ప్రకారమే ఆదివారం రాత్రి 10గంటల ప్రాంతంలో నాగరాజు ఉండే ఇంటిపైకి నలుగురు వ్యక్తులు చేరుకున్నారు. తనపై ఎలాంటి అనుమానం రాకుడదని, నాగరాజు సైతం తన ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఇంట్లో పడుకున్నాడు. అంత నిద్రిస్తున్న సమయంలో మరికొంత మద్యం కావాలని అడగడంతో అమీర్ మద్యం తీసుకువచ్చేందుకు బయటకు వెళ్తున్న సమయంలో, ముందుగానే అనుకున్న విధంగా రాఘవరెడ్డి ఇంటి ముందు ఉన్న విద్యుత్ మోటర్ ఆన్ చేసి వెళ్లాడు. మోటర్ ఆఫ్ చేయడానికి రాఘవరెడ్డి ఇంట్లో నుంచి ఎవరైన బయటకు వస్తే.. దాడికి పాల్పడవచ్చని, నిందితులు పన్నాగం పొందినట్లు పోలీసలు వివరించారు. నిందితులు ఊహించినట్లుగానే రాఘవరెడ్డి ఇంట్లో నుండి ఆయన భార్య వినోద మోటర్ ఆఫ్ చేయడానికి తలుపు తీసి బయటకు వచ్చింది. అక్కడే మాటు వేసి ఉన్న ముగ్గరు దుండగులు ఆమెపై దాడి చేసి, ఆమె నోట్లో చీర కొంగు నొక్కి ఇంట్లోకి చొరబడ్డారు. రాఘవరెడ్డితో పాటు భార్య వినోద, వారి కూతురు మానసలపై ఒక్కసారిగా దాడి చేసి, కత్తులతో వారిని భయబ్రాంతులకు గురి చేయడంతో, భయపడిన రాఘవ రెడ్డి, వారి వద్ద బీరువాలో ఉన్న 70తులాల బంగారంతో పాటు లక్ష 50వేల రూపాయల నగదు పట్టుకుని, వారు ఇంటి నుండి పారిపోయినట్లు హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్‌జీ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ దోపిడి సంఘటనలో ఎసిపి శ్రీనివాస్‌జీ, తిరుమల్‌గౌడ్‌లు డాగ్ స్క్వాడ్, క్లూస్‌టీం సహాకారంతో మూడు టీంలుగా విడిపోయి, గాలింపు చర్యలు చేపట్టారు. దోపిడిలో ఏ చిన్న ఆదారాన్ని వదిలిపెట్టకుండా క్షణ్ణంగా పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టారు. చివరికి రాఘవరెడ్డి కుమారుడు నాగరాజును విచారించగా, ఈ ఘాతుకానికి పాల్పడ్డది.. తానేనని ఒప్పుకోవడంతో, విచారణ సులభతరం అయిపోయింది. ఆ వెంటనే నిందితులను పట్టుకోవడం, వరంగల్ జిల్లాలో భద్రపర్చిన బంగారం, నగదును స్వాధీనం చేసుకోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. పోలీసుల పనితనాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి అభినందించారు. ఈ విచారణలో ఎస్సై మహ్మద్ యూనస్ అలీ, సిసిఐ టీం సురేందర్‌పాల్, సాయి, అవినాష్, టెక్‌టీం సిబ్బంది ప్రదీప్, సంతోష్‌లతో పాటు సిబ్బందిని సిపి అభినందించారు. ఇంత పెద్ద దోపిడి సంఘటనను హుజురాబాద్ ఎసిపి శ్రీనివాస్‌జీ, తిరుమల్ గౌడ్ బృందం ఎమ్మెల్సీ ఎన్నికల హడావిడిలో ఉన్నప్పటికి దొంగతనాన్ని సవాల్‌గా తీసుకుని, చేదించడంపై హుజురాబాద్‌లో సర్వత్ర పోలీసుల పనితీరును ప్రజలు అభినందిస్తున్నారు. అరెస్టు అయిన అయిదుగురు నిందితులను కోర్టులో హాజరుపర్చి, రిమాండ్‌కు తరలించారు.

## నేరాలు-దారుణాలు



## అడవి పందుల వేటగాళ్లకు తీవ్ర గాయాలు

చందుర్తి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

పట్టపగలే అడవి పందుల కోసం వేటాడుతున్న వేటగాళ్లను అడవి పంది ఢీ కొట్టిన సంఘటన చందుర్తి గ్రామ శివారులోని బోడగుట్ట ప్రాంతంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం... చందుర్తి మండలంలో జోగాపూర్ గ్రామానికి చెందిన సంచార జీవనం సాగించే సామాజిక వర్గానికి చెందిన తన సామాజిక వర్గానికి చెందిన వారితో అడవి పందుల వేటకు వెళ్లారు. అప్పటికే వారికి ఒక పంది చిక్కగా, మరో పంది కోసం వేటాడుతున్న క్రమంలో పంది దాడి చేసి పరుగులు తీయడంతో ఓ వ్యక్తికి తీవ్రంగా గాయాలు కాగా, మరో వ్యక్తి స్థలపంగా గాయపడ్డారు సమాచారం, కాగా ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ లో వేములవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా అంబులెన్స్ సిబ్బందికి మాత్రం పొలం గట్టు పైనుంచి కింద పడితే గాయాలయ్యాయని చెప్పినట్లు వారు తెలిపారు. గత ఐదు రోజులుగా చందుర్తి మండలం లో అడవి పందుల వేట జోరుగా సాగుతుందన్న పట్టించుకునే దిక్కు లేకుండా పోయిందని మండల ప్రజలు వాపోతున్నారు. శుక్రవారం రోజున లింగంపేట గ్రామ శివారులోని ఓ గుట్టకు విద్యుత్ విద్యుత్ షాక్ పెట్టి మూడు పందులను హతమార్చి మాంసాన్ని విక్రయించారని స్థానికులు తెలిపారు. ఏది ఏమైనా అటవీ శాఖ అధికారులు వేటగాళ్ల ఉచ్చుకు వన్యప్రాణులు బలి అవుతున్న పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా ఇదే విషయమై అటవీ శాఖ అధికారిని వివరణ కోరగా తమకు ఎలాంటి సమాచారం లేదని, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కృష్ణవేణిలో పది విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం

రుద్రంగి ప్రభాత వార్త:



విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ అన్నారు. సోమవారం రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా పదవతరగతి విద్యార్థులకు పరీక్ష సమయం దగ్గ రపడుతుండటంతో కష్టపడి చదివి అధిక జిపిఏ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు చూపరులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట రాయులు అరెస్ట్

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రం చిన్నాపూర్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు బుగ్గారం పోలీసులు జరిపిన తనిఖీలో సుధాకర్, రాజేశం, బుచ్చయ్య, తిరుపతి, నరేష్, చిన్న గంగారాం, అంజి, మొగిలి, మహేష్ , శ్రావణ్ లు పేకాట ఆడుతుండగా పట్టుకోవడం జరిగింది. వీరి నుంచి 7,030 రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

గోదావరిఖని, ప్రభాతవార్త:

పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాల్ రావు కోరారు. మంగళవారం గోదావరిఖని కోర్టులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో నిర్వహించి, లాయర్లను ఆయన కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని, కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బార్ అసోసియేషన్ నాయకులు తౌటం సతీష్, జవ్వాజి శ్రీనివాస్,భాను, కాంగ్రెస్ నాయకులు వాజిద్ ఖాన్, రహీం, నరేందర్, శ్యాం తదితరులున్నారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

చందుర్తి,ఫిబ్రవరి 25: ప్రభాతవార్త:

చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం మాట్లాడుతూ విద్యార్థులు గత సంవత్సరం ఫలితాల మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని, క్రమశిక్షణతో ఉండాలని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. మార్చిలో జరిగే పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి, ఈ కార్యక్రమంలోఅధ్యాపక బృందం. విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపిటిసి సోదరునికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శ

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని రాజరాంపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు గాజుల మల్లేశం సోదరుడు గాజుల రామస్వామి కి ఇటీవలే గుండెకు శస్త్ర చికిత్స జరగగా విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు, మాజీ మంత్రి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు గాజుల మల్లేశం,క్రిష్ణా, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు,

# మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ రామకృష్ణ డిగ్రీ కాలేజ్, కోరుట్ల బార్ అసోసియేషన్ సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో పలువురు పట్టబద్రులను కలిసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఇట్టి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్,ఆడెపు మధు, జిందం లక్ష్మీనారాయణ, సిపిఐ నాయకులు చెన్న విశ్వనాథం, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, రామకృష్ణ డిగ్రీ కళాశాల పట్టభద్రులు, కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యులు తన్నీరు శ్రీనివాస్ రావు, మచ్చ రమణ మూర్తి, గొనె రాజేష్ ఖన్నా, కస్తూరి రమేష్, ఎంబెరి సత్యనారాయణ, జక్కుల ప్రసాద్ లతోపాటు పలువురు పట్టభద్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలని ప్రచారం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజల పక్షాన నిరంతరం కొట్లాడి, జైలుకు వెళ్ళింది బిజెపి కార్యకర్తలమే అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉందని, బీసీల కోసం నిజంగా పోరాడేది బిజెపి మాత్రమే అని , అసెంబ్లీ ఎన్నికల్లో బీసీని సీఎం చేస్తామని ప్రకటించింది బిజెపినే అని గుర్తు చేశారు. "బీసీలు బీసీలు" అని హంగామా చేస్తున్న పార్టీలు కేవలం ఓట్ల కోసం చేస్తున్న కొంగ జపమేనేని, కులగణనలో ముస్లింలను బీసీల్లో చేర్చినప్పుడు కాంగ్రెస్ మీద ఆ పార్టీలు, ఆ పార్టీల ఎమ్మెల్సీ అభ్యర్థులు నోరు ఎందుకు మెదపలేదన్నారు. బీసీల అభివృద్ధిని అనుక్షణం కాంక్షించే బిజెపి అభ్యర్థులనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని, మేధావులంతా ఒక్కసారి ఆలోచించి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇతరులకు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మాసం ప్రసాద్ ,చెట్లపెల్లి సాగర్ ,ఓం ప్రకాష్ ,గుండేటి వంశీ ,కట్ట శ్రీనివాస్ ,ఇట్యాల శంకర్ ,కొక్కుల మురళి,కోడూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కడకుంట్ల గంగారాం వర్ధంతి వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**

కమ్యూనిస్టు పార్టీ నేత కార్మిక సంఘ నాయకుడు స్వర్గీయ కామ్రేడ్ కడకుంట్ల గంగారాం 33వ వర్ధంతి వేడుకలను పట్టణంలోని శ్రీ ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీడీ కార్మికుల హక్కుల కోసం సంక్షేమం కోసం పోరాడి సాధించిన హక్కులు స్థిర స్థాయిగా నిలిచిపోతాయన్నారు. అనంతరం నేతలు మాట్లాడుతూ 1992 సంవత్సరం పూర్వం బీడీ కార్మిక సంఘం 1963 లో కార్మికుల కూలి వేతనాలు పెంపు తో పాటు పిఎఫ్ ప్రావిడెంట్ ఫండ్ బోనస్, కరువు భత్యం కావాలని సి ప్రభాకర్ తో సమానం కలిసి పని చేశారని వివరించారు. భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేపట్టి ఎంతో మంది పేదలకు ఇండ్లు ఇప్పించారని, బీడీ కార్మిక దవాఖాన నెలకొల్పారని అన్నారు. చేనేత కార్మికులకు సహకార సంఘం నెలకొల్పి వారి హక్కుల కోసం వేతనాల కోసం సంక్షేమం కోసం నిరంతరం పోరాడారని, కోరుట్ల పట్టణంలో మొట్ట మొదటిసారిగా సూపర్ బజార్ ఏర్పాటు చేసి పేదలందరికీ బియ్యం చక్కెర గోధుమలు, కిరోసిన్ లాంటి నిత్యవసర వస్తువులు ప్రభుత్వం నిర్ణయించిన రేటుకే ఇచ్చారని పేర్కొన్నారు. సూపర్ బజార్ కు రెండుసార్లు అధ్యక్షులుగా పని చేశాడన్నారు.మండలంలోని యూసుఫ్ నగర్ సర్పంచ్ గా, మెట్టుపల్లి లోని వెల్లుల్ల సర్పంచ్ గా, మేడిపల్లి మండలంలోని కొండాపూర్ సర్పంచ్ గా వారి హాయంలోనే గెలిచారని వివరించారు . అలాంటి మహోన్నత వ్యక్తి లేని లోటు భారత కమ్యూనిస్టు పార్టీకి కార్మిక వర్గానికి తీరనిలోటని వారి ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు పార్టీ



శ్రేణులు కార్మిక సంఘ గల నేతలు ఐకమత్యంతో ముందుకు సాగాలని వివరించారు. ఈ వర్ధంతి సభలో సిపిఐ రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు చెన్న విశ్వనాథం, మాజీ కౌన్సిలర్ మోలానా, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ నం రాధా, సాంబార్ మహేష్,కొక్కుల గంగాధర్, అందే వంశీకృష్ణ,రాజు తదితరులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

పారిశుద్ధ్య పనులలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బిఎస్ లత అన్నారు. మండలంలోని పైడిమడుగు గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో 100 పన్నులు వసూలు చేయాలని, ఎండాకాలం దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వోదెల రామకృష్ణ, మండల ప్రత్యేక అధికారి, ఆర్డీఓ జివాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పడాల శేఖర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# మహాశివరాత్రి జాతర సందర్భంగా వేములవాడకు స్పెషల్ బస్సులు

**కోరుట్ల, ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ జాతరకి కోరుట్ల డిపో నుండి ప్రత్యేక జాతర బస్సులను కోరుట్ల బస్టాండ్ జాతర క్యాంపు ను కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఈ నెల 25 నుండి 27 వరకు రోజు వరకు 3 రోజులు మొత్తం 62 బస్సులు నడపబడుతున్నాయన్నారు. ఇట్టి జాతర ప్రత్యేక బస్సులు వేములవాడ కట్టకింద, గుడి దగ్గర వరకు వెళతాయని, ఇట్టి ప్రత్యేక బస్సులను పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఇట్టి ప్రత్యేక బస్సులలో పెద్దలకి 120/ రూపాయలు పిల్లలకి 70/ రూపాయలుగా టికెట్ ధర నిర్ణయించడం జరిగిందన్నారు.



# కోరుట్ల వార్త



# నౌనిహాల్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం

**కోరుట్ల, ప్రభాతవార్త:**



కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో పట్టణంలోని నౌనిహాల్ ఉన్నత పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మందికి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వంశీ వైద్య పరీక్షలు చేపట్టి, అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు, రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ రహీం, అబ్దుల్ మువాసిర్ ఉపాధ్యాయులు, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్ సాయితేజ, కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన ఆలయాలు

**మేడిపల్లి, ప్రభాతవార్త:**



మేడిపల్లి మండలం తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గల శివాలయాలు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా అందంగా ముస్తాబయ్యాయి. మండలం లోని ఓంకారేశ్వర స్వామి ఆలయం, కొండాపూర్లోని సంగమేశ్వర స్వామి ఆలయం, తొంబరావుపేట లోని శివాలయం మహాశివరాత్రి కి ముస్తాబాయినాయి. ఆసియా లోనే అతిపెద్ద పాలరాతి విగ్రహం గల ఆలయంలో 9 గంటలకు స్వామివారి విగ్రహం కలుష పూజ తో పాటు ఆలయప్రవేశం, గణపతిపూజా, స్వస్తి పుణ్య హావచనము, కలుష స్థాపన అగ్నిప్రతిష్ట చేసి మధ్యాన్నం ఫలాభిషేకము, మహారుద్ర హావనం, సాయంత్రం గణపతి హావనము, తీర్థ ప్రసాదాల వితరణ చేస్తారు. గురువారం రోజున అనంత స్వామి రథోత్సవం, డోలోత్సవం చేపట్టనున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని పెద్ద సంఖ్యలో భక్తుడు పాల్గొని మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# శ్రీ ప్రభు రాజేశ్వరాస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**భీమారం, ప్రభాతవార్త:**

మహాశివరాత్రి సందర్భంగా భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని శ్రీ ప్రభు రాజేశ్వరాస్వామి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు రుద్రాభిషేకం చేపట్టారు. అనంతరం స్వామి వారి దర్శనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు రాత్రి 7 గంటలకు భజన కార్యక్రమం, రాత్రి 11.30 నుండి 1 గంట వరకు లింగోద్భవ సమయం, అభిషేకాలు ఉంటాయని ఆలయ అర్చకులు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శివుని కృపకు పాత్రులు కావాలని కోరారు.



# అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శివరాత్రి వేడుకలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శివరాత్రి వేడుకలు జరిగాయి. అందులో భాగంగా ఈరోజు ఉదయం గణపతిపూజ, పుణ్యాహావాచనం, రక్షాబంధనం జరిగింది. ఆలయ కార్యవర్గ సభ్యులు గుడికందుల శ్రీనివాస్ ఇంటి నుండి పుస్తెలు మట్టెలు తేవడం జరిగింది. అలాగే కార్యవర్గ సభ్యులు బోనగిరి శ్రీనివాస్ గృహం నుండి పట్టు వస్త్రాలు, కళ్యాణం, సామాగ్రి, పూలు, పండ్లు, పలువురు ముత్తయిదువలు తీసుకువచ్చి కళ్యాణం ఘనంగా నిర్వహించారని, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. ఈనాటి కార్యక్రమానికి ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దాతలకు స్వామివారి ప్రసాదం వేద బ్రాహ్మణులచే అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వేద పండితులు పురాణ బ్రహ్మ బిరు దాంకితు లు సభాపతి బ్రహ్మశ్రీ తిగుళ్ళ విశు శర్మ, నారాయణ శర్మ, ఆలయ అర్చకులు రోహిత్ శర్మ కళ్యాణం క్రతువు నిర్వహించారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ బట్టు సుధాకర్, ట్రస్ట్ సభ్యులు కొత్త మోహన్, వీరభత్తిని శ్రీనివాస్, గుడిగందుల శ్రీనివాస్, కొత్తపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి నాగభూషణం, ఉటూరి ఉమాపతి, బోనగిరి శ్రీనివాస్, బట్టు అరుణ్, అనంతుల ప్రేమ్ కుమార్, ఎర్ర రంజిత్కుమార్, మానుక సంతోష్ 800 ఎనగందుల నాగభూషణం, ముసిపట్ల లక్ష్మీనారాయణ. రాచకొండ మురళీధర్. నూనె రాధాకృష్ణ, సామాజిక కార్యకర్త త వుటు రామచంద్రం, భక్తులు, మాతలు, పాల్గొన్నారు.

# సెర్ప్ కార్యక్రమాలు స్త్రీ నిధి కార్యక్రమాలు పూర్తి చేయాలి

## జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్

**జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:**

జగిత్యాల మండలం గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న సెర్ప్ కార్యక్రమాలు స్త్రినిది కార్యక్రమాలు నిర్దేశించిన లక్ష్యాలు ఆర్థిక సంవత్సరం ముందుగానే పూర్తి చేయాలని ఎపియంల పర్యవేక్షణలో సి.సి.లు, స్త్రినిది అసిస్టెంట్ మేనేజర్లు పూర్తి చేయాలని అన్నారు జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నాడు జిల్లా స్థాయి సెర్ప్ సిబ్బంది సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది స్త్రినిది జోనల్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ స్త్రీనిధి కి సంబంధించి మహిళలు ఏర్పాటు చేసుకున్న బ్యాంక్ అనిప్రయివేట్ ఫైనాన్స్ పట్ల, అధిక వడ్డీ బారిన పడకుండా ఉండడానికి ఏర్పాటు చేసిన సంస్థ స్త్రినిది అని కాబట్టి అవసరాలకు ఎప్పుడైనా లోను పొందే అవకాశం ఉంటుందని అలాగే ఎలాంటి బకాయిలు లేకుండా చూడాలని అన్నారు ఇంకా బ్యాంక్ లింకేజీ లోకోస్ యాప్ అజ్విక ఎంట్రీ మార్కెటింగ్, డైరీ అడిటింగ్




తదితర అంశాల గురించి సమీక్షించారు జిల్లా డి.పి.యం.లు మానిక్ రెడ్డి విజయ భారతి వెంకటేష్ మల్లేశం స్త్రినిది రీజినల్ మేనేజర్ రాం నారాయణ లతో పాటు అన్ని మండలాల ఎపియం లు సి.సి.లు, స్త్రినిది అసిస్టెంట్ మేనేజర్లు తదితరులు హాజరయ్యారు

# ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలవార్షికోత్సవ వేడుకలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణం లోని ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాలవార్షికోత్సవ వేడుకలు మంగళవారం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సుదోదన్225 పేరుతో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామకృష్ణ మరియు ఎన్ ఎస్ వి విద్యార్థి సంస్థల చైర్మన్ యాద రామకృష్ణ ,ఎన్ఎస్వి విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ , ఎన్ఎస్వి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ పల్లెర్ల నరేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, విద్యార్థులు పల్లెటూరు వాతావరణం కళ్ళకు అద్దినట్టుగా చూపిస్తూ చేసిన జానపద గేయాలు మరియు మన సాంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడేలా ముందస్తు శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శివుని వేషాధారణ, హనుమాన్ వేషధారణలతో చేసిన నృత్యాలు అందరిని హృదయాలను ఆకట్టు కొన్నాయి , దేశభక్తిని చాటే వివిధ నృత్యాలు అందరిని అలరించాయి ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా డిగ్రీ మొదటి సంవత్సరం నుంచే డిగ్రీ తర్వాత చేరబోయే కోర్సుల గురించి ముందు నుంచే ఒక ప్రణాళిక ఏర్పరచుకొని పట్టుదలతో చదవాలని గ్రామీణ ప్రాంత విద్యార్థులని వెనుకడుగు వేయకుండా ఇంగ్లీష్ భాష పై పట్టు సాధిస్తూ ప్రతి అంశంలో ముందుండేలా తయారు కావాలని అలాగే క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న ఎన్ఎస్ఈ డిగ్రీ కళాశాలలో మీరు చదువుతున్నందుకు అందరూ గర్వపడాలని రాబోయే రోజుల్లో మంచి ఉద్యోగాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ అకాడమిక్ డైరెక్టర్ శ్రీ పెద్ద నరేష్ , కళాశాల డైరెక్టర్ పల్లెల నరేష్ ఎన్ఎస్వి కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ గోపు మునీందర్ రెడ్డి ఎన్ఎస్వి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే మల్లికార్జున్ అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవతరగతి పరీక్షకేంద్రాల పరిశీలన

**రాయికల్ ప్రభాతవార్త :**

రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు, ప్రాథమిక పాఠశాల తదితర పదవతరగతి పరీక్షలు నిర్వహించే కేంద్రాలను జగిత్యాల జిల్లా విద్యాధికారి కె.రాము మంగళవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లోని వసతులు తరగతి గదులను చూశారు సి.సి. కేమెరాల అమరిక విద్యుత్ సౌకర్యం తాగునీటి వసతి విద్యార్థులు కూర్చునేందుకు వీలుగా బెంచీలు తప్పని సరిగా ఉండాలని అన్నారు పరీక్షలు రాయు విద్యార్థులకు తగు వసతి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ములస్తం గంగాధర్ ఇంచార్జీ ఉపాధ్యాయులు పి.రాజశేఖర్ ఉపాధ్యాయులు అయిత ప ద్మచెరుకు మహేశ్వర శర్మ ,గుండేటి తరంగిణి, ఏనుగు రజిత, కె.ప్రశాంత్ పి.రమేష్, అర్షియాఫర్వీన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.రమేష్ నర్సయ్య, యల్.రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



రంగోత్సవ్ సంస్థ నిర్వహించిన జాతీయ పోటీల్లో కొడిమ్యాల ఆదర్శ పాఠశాల విద్యా ర్థులు ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్, కలరింగ్, కా ర్టూన్, గ్రీటింగ్ కార్డ్ తయారీ, కెరికేచర్ తదితర పోటీలలో ప్రతిభ కనబరిచారు. నాలుగు బంగారు, పది వెండి, మూడు కంచు పతకాలతో పాటు పలు ప్రోత్సాహక బహుమతులు గెలుచుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎ.రాజేశం, సత్యానందం, అలేఖ్య జాతీయ కలరింగ్ పోటీలో ప్రోత్సాహక బహు మతులు గెలుచుకున్నారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ బి లావణ్య అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ జాతీయ పోటీల్లో పథకాలు గెలుచుకోవడం అభినందనీయమన్నారు. గైడ్ టీచర్ రమణ, ఉపాధ్యాయులు ప్రణిత, విజయ్ కుమార్, మల్లేశం, శ్రీధర్, పద్మప్రియ, రోహిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



# రాయికల్ పెద్ద చెరువును ఎస్సారెస్పీ నీటితో నింపాలి

**రాయికల్ ప్రభాతవార్త :**



వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి కష్టాలు రాకుండా పెద్ద చెరువ్వు ఎస్సారెస్పీ నీటీ తోనింపాలని రైతు నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణ పెద్ద చెరువు ను ఎస్సారెస్పీ డి 52కెనాల్ నీటితో నింపాలని రాయికల్ తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ కు మంగళవారం రైతులు వినతి పత్రాన్ని అందించారు. గత సంవత్సరం చెరువులో నీటి స్థాయి అధికంగా ఉందని ప్రస్తుతం చెరువులోని నీటి భూగర్భ స్థాయికి చేరేలా ఉందని అన్నారు. త్రాగు, సాగునీటి కష్టాలు రాకుండా అధికారులు ముందస్తు అప్రమత్తమై చెరువులో నీళ్లు నింపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుతారి తిరుపతి, ముత్యం రాజు, మహేష్ గౌడ్ గంగారెడ్డి, రాము, పడాల గోపి, సత్యం, నరేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మూటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో సైన్స్ ఫెయిర్

**రాయికల్ ప్రభాతవార్త:**



సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయికక్ మండలం జడ్పిహెచ్ఎస్ మూటపల్లి లో సైన్స్ ఫెయిర్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది ఇట్టి సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు రకరకాల సైన్స్ పరికరాలను తయారుచేసి ప్రదర్శించడం జరిగింది మరియు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం విజేతలకు బహుమతులను అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వనిత తాజా మాజీ సర్పంచ్ బెక్కం తిరుపతి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు సందర్శించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొల్లి శ్రీనివాస్ సైన్స్ ఉపాధ్యాయులు ముక్కెర శేఖర్ జాన్ ఉపాధ్యాయులు రాజ్ కిరణ్ రాజు సుజాత అంజు బేగం ప్రియాంక విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి గ్రామానికి చెందిన నాయకులు ఆర్ ఎం పీ వెంకటేష్ తల్లి బోయినీ గంగవ్వ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వెంట నాయకులు నాడెం శంకర్ భక్కషెట్టి ఆంజనేయులు గంగారెడ్డి జెట్టి తిరుపతి మాజీ కౌన్సిలర్ కూతురురాజేష్ అబ్దుల్లా అభి, శ్రీకాంత్ నరేష్ తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డికి అండగా పట్టభద్రుల ఓటర్లు

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వుట్కూరి నరేంద్ర రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని పట్టభద్రుల సమస్యలు పరిష్కారానికి నరేందర్ రెడ్డి పట్టుదలతో కృషి చేస్తారని వారికి పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్నదని. యువత మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని పట్ట బద్రులకు అండగా ఉంటామని అన్ని విధాల మీ సమస్యలకు ముందుండి పరిష్కరిస్తామని కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్సీగా గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషేర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ, దామెర రాజశేఖర్ రెడ్డి, అశోక్, జిల్లా యూత్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, యూత్ నియోజకవర్గ సెక్రటరీ అమ్ముల పవన్, నల్లూరి సాగర్, మాజీ ఎంపీటీసీ సుదర్శన్, యండి జాఫర్, మామిడి రాజశేఖర్ రెడ్డి, ఇప్పపల్లి గణేష్, గోపిడి నరేష్, బైండ్ల శ్రీకాంత్, కొంపెల్లి రాజయ్య, దుంగేరి నరేష్, ఒబ్బాస్ మల్లేష్, ఎట్టెం మల్లేష్, ముద్దం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా ప్రారంభమైన వీరబ్రహ్మేంద్ర స్వామి ఉత్సవాలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

పట్టణంలోని విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వార్షిక కళ్యాణ మహోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో భాగంగా ఉదయం సుప్రభాతం, ఆలయ ప్రదక్షిణ, అభిషేకం, పుణ్యాహవచనం, మంటప ఆవాహ అర్చనలు, బ్రహ్మగారి మూల మంత్ర హోమం, రుద్ర హోమం, మృత్యుంజయ హోమం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు పురోహితులు నిర్వహించారు. అలాగే బుధవారం రాత్రి జరిగే గోవిందమాంబసమేత వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవ సందర్భంగా 30 మంది దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఇందూరి గిరిధర్, దురిశెట్టి నటరాజ్, వంగల మహేష్, కోటగిరి తిరుమల చారి, శ్రీరామోజు ప్రవీణ్ ,గాలిపెల్లి నాగరాజు, తుమ్మనపల్లి రాం ప్రసాద్, స్వర్ణకార సంఘ రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి ,వ్యాపార సంఘం అధ్యక్షులు నాంపల్లి మారుతి, ఇల్లెందుల శ్రీధర్, ఉపాధ్యక్షుడు బిజ్జరపు భూమేశ్వర్, కార్యదర్శి వంగల మహేందర్, నాయకులు ఏలేశ్వరం



నర్సయ్య, తునికి ఆనంద్ ,శేఖర్, ఆకోజి శ్రీధర్ ,కడార్ల హరికృష్ణ, కోటగిరి దశరథం, దోనోజీ వెంకటేష్, స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కళాధర పాఠశాలలో సైన్స్ డే వేడుకలు

కథలాపూర్-ప్రభాతవార్త:



కథలాపూర్ మండలంలోని కళాధర పబ్లిక్ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు ఎంఈఓ లోకిని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక రంగాల్లో అభివృద్ధి దిశలో ముందుండాలని, సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థుల్లో జోడించాలని దృఢ సంకల్పం విద్యార్థులలోఉండాలని తెలిపారు. పిల్లలు తయారు చేసిన వస్తువులు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. పిల్లల తల్లిదండ్రులు ఎగ్జిబిషన్లో పాలుపంచుకున్నారు. కార్యక్రమంలో కళాధారపబ్లిక్ స్కూల్ చైర్మన్ గడ్డం భూమారెడ్డి, డైరెక్టర్ దివాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కమలాకర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# విద్యార్థులకు పెన్నుల అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో చదివే పదవ తరగతి విద్యార్థులకు శ్రీనివాసుల నామముగల కోరుట్ల గ్రూప్ సభ్యులు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల శ్రీనివాసులు సమన్వయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు ఈ వచ్చే నెల రోజుల సమయంలో కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవలన్నారు. ఉన్నత విద్యలు అభ్యసించడానికి తొలిమెట్టు పదవ తరగతి కాబట్టి సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదవాలని, ఎలాంటి సందేహాలు ఉన్న ఆచార్య బృందంతో ఎప్పటికప్పుడు విద్యాపరమైన సందేహాలను నివృత్తి చేసుకొని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య బృందం, శ్రీనివాసుల బృందం నీలి శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, మునిగాల శ్రీనివాస్, వడ్నాల శ్రీనివాస్, దుబాయ్ శ్రీనివాస్, వెలువయి శ్రీనివాస్, తుమ్మనపల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# తడి పొడి హానికరమైన చెత్త,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన

కోరుట్ల, ప్రభాతవార్త:



మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు స్వచ్ఛ సర్వేక్షన్ 202425 లో భాగంగా స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు, పలు వార్డులలో ప్రజలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ ఆధ్వర్యంలో పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త, హానికరమైన చెత్త, 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ మీ ఇంటి నుండి వచ్చే వ్యర్థాలు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి, తడి చెత్త ఆకుపచ్చ డబ్బాలో,పొడి చెత్త నీలిరంగు డబ్బాలో వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని, తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేస్తామన్నారు. పొడి చెత్తను డి.ఆర్. సి. సి, సెంటర్ కు తరలిస్తామని, కావున పట్టణ ప్రజలు తడి చెత్త, పొడి, హానికార చెత్తను వేరు చేయుటకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ బి.అశోక్ ,ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్,వార్డ్ ఆఫీసర్ మధు, ఇతర వార్డ్ ఆఫీసర్లు, ప్రభుత్వ బాలికల పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుంటుక పరంధాం మృతదేహానికి ఘన నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ బిడి లీవ్స్ కాంట్రాక్టర్ గుంటుక పరందాం మంగళవారం మృతిచెందారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మృతదేహానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం మాజీ కౌన్సిలర్లు బలిజ పద్మ రాజారెడ్డి, ఎంభేరి నాగభూషణం, అయిండ్ల గణేష్, పడాల నారాయణ గౌడ్ తదితరులున్నారు.




# యూరియా కొరత లేకుండా చూడాలి

## -బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



కోరుట్ల నియోజకవర్గంలో రైతుల కు యూరియా కొరత లేకుండా చూడాలని వ్యవసాయ శాఖ జెడిఏ తో మంగళవారం ఫోన్ ద్వారా మాట్లాడి కోరారు. అలాగే ఈ సంవత్సరం పొలాలలో గత సంవత్సరం రబీ కంటే ఎక్కువ ప్రస్తుత రబీ లో మొక్కజొన్న ఎక్కువ సాగు చేశారని, రైతుల యూరియా ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని , అనుగుణంగా ఎక్కువ యూరియా తెప్పించాలని జేడీఏ కు వివరించినట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరి పంట పొట్ట దశలో ఉంది కాబట్టి ఈ సమయం లో యూరియా చాలా అవసరం అని, ఈ ప్రాంతంలో యూరియా కొరత వలన రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, దీంతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉంది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతు సంక్షేమం కోరే ప్రభుత్వం అని పేరు కాబట్టి, ఇప్పటికైనా అధికారులు స్పంధించి మన ప్రాంత పరిస్థితిని పై అధికారుల దృష్టి కి తీసుకొని పోయి, యూరియా కొరత లేకుండా చూడాలని కోరారు.

# శివరాత్రికి ముస్తాబైన ఓంకారేశ్వర ఆలయం

మెట్పల్లి అర్బన్ ప్రభాత వార్త:



అతి పురాతనమైన మెట్పల్లి పట్టణంలోని ఓంకారేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాల ఏర్పాట్లు మంగళవారం జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మైలారపు లింబాద్రి తో పాటు మెట్పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు పర్యవేక్షించారు అనంతరం వారు మాట్లాడుతూ భక్తుల తాకిడి ఎక్కువ ఉంటుందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చల్వ పందిర్లు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసే విధంగా అధ్యక్షులు సూచించారు ఎలాంటి అసౌకార్యాలకు గురికాకుండా భక్తులకు అన్ని రకాల సేవలు చేసుకునే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అధ్యక్షులు తెలిపారు ఈ పర్యవేక్షణలో కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# బార్ కౌన్సిల్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా జువ్వాడి ప్రచారం

మెట్ పల్లి, ప్రభాతవార్త:

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు మంగళవారం పట్టణంలోని బార్ కౌన్సిల్ లో న్యాయవాదులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తుందని, పార్టీ బలపరిచిన అభ్యర్థికి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుప్పాల లింబాద్రి, న్యాయవాదులు సురభి అశోక్, మధుసూదన్ రెడ్డి, అబ్దుల్ హఫీజ్, మోహన్ రెడ్డి, రాజోజి భూమయ్య తదితరులు ఉన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**- ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేయాలి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



శాసనమండలి ఎన్నికల పోలింగ్ జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సిరిసిల్ల, చందుర్తి, కోనరావు పేట మండల కేంద్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో, వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ రాజేశ్వర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ పోలింగ్ సజావుగా జరిపేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండాలని, సీసీ కెమెరాలు లేదా వెబ్ కాస్టింగ్ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను చెక్ చేసుకోవాలని ,100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద డమ్మీ బ్యాలెట్ అతికించాలని అన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పాస్పోర్ట్ , డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్ , పాన్ కార్డు ఆధార్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, యూడి ఐడి, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు కోసం ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు. అనంతరం కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామంలోని ఇసుక రీచ్ ను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్ తహసిల్దార్లు విజయ్ ప్రకాష్ రావు, మహేష్, సుజాత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై బి ఆర్ స్ ఎంఎల్ ఏ లు, ఎం ఎల్ సీ లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి పిర్యాదు చేశారు. అనంతరం సచివాలయం మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ సిరిసిల్లలో కేటీఆర్‌పై అభిమానంతో ఓ అభిమాని టీ షాప్ నిర్వహిస్తున్నారని ట్రేడ్ లైసెన్స్ లేదని షాప్ క్లోజ్ చేయడమే కాకుండా.. వ్యక్తిగతంగా ఆ వ్యక్తిని ఇబ్బందుల గురిచేస్తున్నారని పేర్కొన్నారు,. స్వయంగా సిరిసిల్ల కలెక్టర్ అధికార దర్పంతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం దుర్వినియోగం చేసి ప్రజల్ని భయపెడుతున్నారని అన్నారు. అందుకే సిరిసిల్ల కలెక్టర్‌పై సీఎస్‌కు కంప్లైంట్ చేసినట్లు తెలిపారు. ఎటువంటి నోటీసు ఇవ్వకుండా షాపును క్లోజ్ చేయడం ఏంటని ఆగ్రహించారు.బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న వారిని అనవసరంగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. మొన్న టీ షాపు యజమానిని ఇబ్బంది పెట్టారు.. నేడు కార్యకర్తలను ఇబ్బంది పెట్టారు.. ఇలా మొదటిసారి కాదని.. రోజూ ఇదే తంతు అని అన్నారు. రాష్ట్రంలో అధికారుల పనితీరుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లిఖిత



పూర్వకంగా ఫిర్యాదు చేశాం.. చర్యలు తీసుకొని నియంత్రించాలని విజ్ఞప్తి చేశాం.. నియంత్రించకపోతే బీఆర్ఎస్ తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ప్రకటించిన బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

# మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయండి

**-సింగ సముద్రం నింపి సాగునీరు అందించండి.**

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

మల్కపేట రిజర్వాయర్ ద్వారా మిడ్ మానేర్ నీటిని ఎత్తిపోసి సింగ సముద్రాన్ని నింపాలని నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కోరారు. సింగ సముద్రం ఆయకట్టు రైతుల విజ్ఞప్తి మేరకు నీటిని విడుదల చేయాలని కోరుతూ మంత్రి ఉత్తమ్‌కు కేటీఆర్ లేఖ రాశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే మల్క పేట రిజర్వా యర్ ఎత్తి పోతల ట్రయల్ రన్ కూడా పూర్తి అయిందని.. ఎన్నికల కోడ్ రావడం వలన ప్రారంభోత్సవం చెయ్యలేక పోయాం అన్నారు. ఇప్పుడు మిడ్ మనేరులో 17 టీఎంసీల నీరు ఉన్నందున నీటిని ఎత్తి పోసి సింగ సముద్రం పరిధిలోని దాదాపు 2000 ఎకరాలకు సాగు నీరు అందించాలని కోరారు. మల్కపేట రిజర్వాయర్ ద్వార నీటిని ఎత్తిపోయడం వలన రాచర్ల బొప్పాపూర్, రాచర్ల గొల్లపల్లి, దేవుని గుట్ట తండా, రాచర్ల తిమ్మాపూర్, బాకూర్ పల్లి తండా, రాజన్న పేట, కిష్టునాయక్ తండా, అల్మాస్పూర్, అక్కపల్లి, బుగ్గ రాజేశ్వర తండా, నారాయణ పూర్, ఎల్లారెడ్డిపేట, కోరుట్ల పేట, సముద్రలింగాపూర్ రైతుల పంటలను కాపాడుకున్న వాళ్ళమ వుతామని విజ్ఞప్తి చేశారు.



## బిజెపి టీచర్స్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

**-జిల్లా బీజేవైఎం అధ్యక్షులు రాజిరెడ్డి**

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోనీ ప్రెస్‌క్లబ్‌లో మండల బీజేపీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాగుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎలక్షన్లో భాగంగా బిజెపి అభ్యర్థులైనటువంటి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి చిన్నమలై అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య కు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.గ్రాడ్యూయేట్లు, టీచర్స్ సమస్యలపై ఇప్పటివరకు కొట్లాడింది ఒక బీజేపీ పార్టీ నే అని అన్నారు.317 జీఓ విషయంలో బండి సంజయ్ జైలుకు సైతం వెళ్లారని తెలిపారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను ఈ ఎలక్షన్లో గెలిపిస్తే రానున్న రోజుల్లో నిరుద్యోగ టీచర్స్,సమస్యలపై కొట్లాడేందుకు ముందు వరుసలో ఉండి పోరాడుతారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆసాని రాంలింగారెడ్డి,గజాభింకర్ సంతోష్, చిందం నరేష్,బోయ రాజు,కాళీ చరణ్,కసుగంటి రాజు,సిరిసిల్ల వంశీ, నులుగొండ శ్రీనివాస్,జిందం సంతోష్, భాను, యాదగిరి, గోపి, శ్రీధర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా మసీదుల వద్ద మౌలిక వసతులు కల్పించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

ఈద్గా మసీదుల వద్ద మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిని భారతి ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశంలో కార్యాలయంలోరంజాన్ మాసము పండుగ సందర్భంగా రంజాన్ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్బంగా జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ అధికారిని భారతి మాట్లాడుతూ రంజాన్ మాసము పురస్కరించుకొని రంజాన్ మాసం సందర్బంగా ఏర్పాటులను పూర్తీ చేయాలన్నారు. మస్జిద్‌లు, ఈద్గా లలో సానిటేషన్ చెయ్నిచి శుభ్రంగా ఉంచాలని , విద్యుత్ దీపాలు, నీరు అందు బాటులో ఉంచాలని జిల్లా పంచాయతి అధికారులు, మున్సిపల్ కమీషనర్ పర్యవేక్షించాలని అన్నారు.సహర్ ,ఇఫ్తార్ సమయం మరియు ప్రార్థన చేసే సమయాలలో తప్పనిసరి విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని సంబంధిత అధికారులను తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారిని రాధా బాయి , జిల్లా పంచాయతి అధికారి బి.శేషాద్రి, మునిసిపల్ కమీషనర్ సమ్మయ్య , వేములవాడ మునిసిపల్ కమీషనర్ అన్వేష్, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై అధికారిని పి వసంత లక్ష్మి , డి ఏస్ పి మురల్లి కృష్ణ , డి.అరవింద్ చారీ , తహసిల్దార్ ఎం. ఉమా రాణి , ముస్లిం మత పెద్దలు, మస్జిద్ కమిటి పెద్దలు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## ప్రజలు తిరస్కరించిన బుద్ధి మారలేదు

**టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సత్యం**

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెప్పిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బుద్ధి మారలేదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం పేర్కొన్నారు .మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ తెలంగాణ భవన్‌లో ఇటీవల జరిగిన బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ అధ్యక్షులు కె. చంద్రశేఖర్‌రావు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి 2018 అసెంబ్లీ ఎన్నికలలో రెండోసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ మళ్లీ అదే తంత్రాన్ని ఇప్పుడు ప్రయోగించాలని చూస్తున్నారని విమర్శించారు. సెంటిమెంట్‌తో 10 సంవత్సరాలు అధి కారంలో ఉన్న కేసీఆర్ కుటుంబం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వనరులను దోచుకున్న దోపిడీ కుటుంబం అన్నారు . నారా చంద్రబాబు నాయుడుపై మరోసారి విమర్శలు చేస్తే సహించేది లేదని సత్యం హెచ్చరించారు.

## ఆర్థిక అక్షరాస్యత పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార:



ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 24 నుండి 28 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుటుంబం, దేశ అభివృద్ధికి మహిళా సాధికారత ఎంతో అవసరమని, ప్రతీ ఒక్కరూ పొదుపు చేయడం అలవర్చుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ టీ.ఎన్.మల్లికార్జున రావు, జిల్లా ముఖ్యప్రణాళిక అధికారి పి.బి.శ్రీనివాస చారి, జిల్లా పౌరసంబంధాల అధికారి వి.శ్రీధర్ పాల్గొన్నారు.

## పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ డివిజన్ లకు సంబంధించి సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం సాయంత్రం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ నెల 27 వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి కేటాయించిన సిబ్బందికి బుధవారం ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా ఎన్నికల సామాగ్రి పంపిణీకి కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ సామాగ్రిని పంపిణి చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో త్రాగునీటి వసతి, భోజన వసతి కల్పించాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది ఎన్నికల సామాగ్రితో వారికి కేటాయించిన వాహనాలలో పోలింగ్ స్టేషన్లకు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ లు రాధాభాయి, రాజేశ్వర్, తహశీల్దార్లు ఉమారాణి, మహేష్, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అరిగోస పడుతున్న తెలంగాణ ప్రజలు

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు అరిగోస పడుతున్నారని, అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఓ పంక్షన్ హాల్‌లో బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కోరుకంటి చందర్ బిఆర్ఎస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి వివరించాల్సి న అవసరం ఉందని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన బిఆర్ఎస్‌లోనే కొనసాగుతున్న శ్రేణుల నిబద్ధత ఎంతో గొప్పదన్నారు. రాబోయే రోజులు మనవేనని, గులాబీ శ్రేణులు వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది గులాబీ జెండా అని, రాష్ట్ర శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసింది తొలి సిఎం కెసిఆర్ అని, బిఆర్ఎస్ శ్రేణులు గులాబీ పార్టీ పటిష్టత, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి పల్లెలో గులాబీ శ్రేణులు కలియతిరగాలని, బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమమే లక్ష్యంగా తాము పని చేశామని అయితే పదవుల కోసం మాత్రం ఉద్యమంలో తిరగ లేదని చెప్పారు. పదవులే ప్రధానంగా, హోదలే లక్ష్యంగా ఉద్యమ పార్టీలో తిరగడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ శ్రేణులు తీసుకోవాల్సి న అంశాలు, భయంగా తాము పని చేశామని అయితే పదవుల కోసం మాత్రం ఉద్యమంలో తిరగ లేదని చెప్పారు. పదవులే ప్రధానంగా, హోదలే లక్ష్యంగా ఉద్యమ పార్టీలో తిరగడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ శ్రేణులు తీసుకోవాల్సి న అంశాలు, ఖుమ్మరి శ్రీనివాస్, గాదం విజయ, కల్వచర్ల కృష్ణ వేణి, బాదె అంజలి, ముదాం శ్రీనివాస్, గోపు అయిలయ్య, నడిపెల్లి మురళీధర్ రావు, అచ్చ వేణు, నూతి తిరుపతి, రాకం వేణు, జెవి.రాజు, బొడ్డు రవీందర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కాల్వ శ్రీనివాస్, చెలకలపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, కన్నూరి సతీష్ కుమార్, కొలిపాక మధుకర్ రెడ్డి, బండారి ప్రవీణ్, ఆర్శనపల్లి శ్రీనివాస్, తుంగపిండి సతీష్, మెరుగు పోశం, జక్కుల తిరుపతి, మామిడాల ప్రభాకర్, కోల లత, పిల్లి రమేష్, తోట వేణు, మేడి సదానందం, బొబ్బిలి సతీష్, కుడుదుల శ్రీనివాస్, మాదాసు రామమూర్తి, నిట్టూరి రాజు, మహేందర్, ఆవునూరి వెంకటేష్, కోడి రామకృష్ణ, చల్లా రవీందర్ రెడ్డి, అడప శ్రీనివాస్, సత్యం, సట్టు శ్రీనివాస్, వీరాలాల్, నీరటి శ్రీనివాస్, ప్రశాంత్ ముదిరాజ్, యాసర్ల తిమోతి, ముద్దసాని సంధ్యా రెడ్డి, కిరణ్, రామారాజు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ప్రశాంతంగా సహకరించాలి

**రామగుండం సిపి ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రామగుండం కమిషనరేట్ పరిధిలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, కమిషనరెట్ అధికారుల సమన్వయంతో కలిసి ఎన్నికలు నిర్వహణ చేపడుతున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. కమీషనరేట్‌లోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్స్ వ్యాప్తంగా పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 108, లొకేషన్లు 36 ఉన్నాయని తెలిపారు. ఇందులో పెద్దపల్లి జోన్ వ్యాప్తంగా ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 50 కాగా లొకేషన్లు 15 ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా మంచిర్యాల జోన్ వ్యాప్తంగా ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలు 58 కాగా, లొకేషన్లు 21 ఉన్నాయని తెలిపారు. అన్ని పోలింగ్ స్టేషన్లకు నెంబర్ మార్క్ చేయడం జరిగిందని, పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్, జియో ట్యాగింగ్ పూర్తి చేయడం జరిగిందని, రూట్ మొబైల్స్ 19, స్ట్రైకింగ్ ఫోర్స్ 17, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ 05, ఎఫ్ఎస్‌టి, విఎస్‌టి టీమ్స్ 07 ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి పని చేస్తున్నాయని తెలిపారు.



ఎసిపిలు 5, సిఐలు 21, ఎస్ఐలు 37, ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు 111, కానిస్టేబుళ్లు 198, ఆర్మడ్ సెక్షన్ 17.5 సెక్షన్స్, హెచ్‌జిఎస్ 78 మొత్తం పోలీస్ అధికారులు, సిబ్బంది 560 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎసిపిలు డివిజన్ల పరిధిలో, సిఐలు సర్కిల్ పరిధిలో బందోబస్తు పర్యవేక్షణ చేస్తారని సిపి తెలిపారు. కమిషనరేట్ పరిధిలో పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఈ సందర్భంగా ఈ నెల 27న పోలింగ్ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ఈ నెల 25 సాయంత్రం 4 గంటల నుండి ఈ నెల 28 ఉదయం 8 గంటల వరకు పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల చుట్టూ 163 బిఎన్ఎస్ఎస్ 2023 సెక్షన్ అమలు చేస్తున్నట్లుగా సిపి తెలిపారు. ఐదుగురు కానీ, అంతకంటే ఎక్కువ మంది కానీ గుంపులు గుంపులుగా తిరగవద్దని, పార్టీ జెండాలు, పార్టీ గుర్తులు, ప్లే కార్డ్స్ ధరించవద్దని, ప్రదర్శించవద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని, ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటివి నిర్వహించడం నేరంగా పరిగణించడంతోపాటు సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిపి హెచ్చరించారు. ఓటు హక్కు కలిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు, పోలీసుల సలహాలు, సూచనలు పాటించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించాలని సూచించారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వైట్ సీలింగ్ టెంట్లు అందజేత

**జూలపల్లి, ప్రభాతవార్త:**

మహా శివరాత్రి సందర్భంగా జూలపల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వైట్ సీలింగ్ టెంటు ప్యాండల్సు అత్యవసరమని శివాలయ కమిటీ తెలియజేయగా వారి కోరిక మేరకు శివాలయ నిర్మాణ దాత నల్ల మనోహర్ రెడ్డి కి (50,000/) యాబై వేల రూపాయల విలువ చేసే వైట్ సీలింగ్ టెంట్ లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా వైట్ సీలింగ్ టెంట్లను అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. శివాలయం నిర్మాణ దాత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నల్ల మనోహర్ రెడ్డి, జూలపల్లి సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, నాయకులు పొట్టాల మల్లేశం, లోక లింగారెడ్డి, వజ్రారెడ్డి, పాటకుల అనిల్, గుమ్మడి రాజిరెడ్డి, మల్లెత్తుల కనుకయ్య, వంగపల్లి వెంకటరమణ, కోడూరి మహేష్, మేర



శ్రీను, బండి రాజిరెడ్డి, కూసి రాజయ్య, గంప రమేష్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడకు సింగరేణి రెస్క్యూ బృందం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**

దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో జరిగే మహా శివరాత్రి వేడుకలలో సింగరేణి రెస్క్యూ బృందం తమ సేవలను అందించడానికి రామగుండం రెస్క్యూ స్టేషన్ నుండి మంగళవారం బయలుదేరి వెళ్లిందని ఆర్జీ 2 డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో విజ్ఞప్తి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

మేరకు సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం ఆదేశాలతో 18 మందితో కూడిన రెస్క్యూ బృందం వేముల వాడకు వెళ్లారు. మహాశివ రాత్రి వేడుకల నవేములవాడకు సింగరేణి రెస్క్యూ బృందం

## మహాశివరాత్రి ని పురస్కరించుకొని..
# ఆలయాలలో పటిష్టమైన బందోబస్తు

**- జిల్లా సూపరింటెండెంట్ ఆప్ పోలీస్ అశోక్ కుమార్**

మెట్‌పల్లి(మల్లాపూర్), ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలోని శివాలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రంలో ని కనక సోమేశ్వర స్వామి ఆలయ పరిసర ప్రాంతాలను మంగళవారం ఎస్ పి అశోక్ కుమార్ సందర్శించి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లాపూర్ మండల కేంద్రంలో గల కనక సోమేశ్వర స్వామి జాతర ఉత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి సందర్భంగా జరుగు జాతర కు ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని, ఎలాంటి నేరాలకు తావులేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో, క్యూలైన్లలో, వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయవలసిన భద్రత ఏర్పాట్ల గురించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ కంట్రోల్ రూమ్ ను సంప్రదించాలని సూచించారు. దర్శనానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటిస్తూ స్వామి వారిని దర్శించుకుని క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం ఆలయంలో స్వామీ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. జిల్లా ఎస్పీ వెంట మల్లాపూర్ ఎస్.ఐ రాజు ,తదితరులు ఉన్నారు.

# నరేందర్ రెడ్డిని గెలిపించాలి

ఓదెల ప్రభాతవార్త:



. ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మంగళవారం ఓదెల మండల కేంద్రంలో పట్టభద్రులను మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఓదెల మండల నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూ రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్య పరిష్కారం చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే దిశలో ఎన్నో కంపెనీలు తీసుకువచ్చి ముందు పోతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ మాజీ వార్డు సభ్యులు మీనుగు సంతోష్ నాయకులు రేగుల సదానందం గడిగొప్పుల నరేష్ దొమ్మటి సదానందం హరిపురం గ్రామంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్ తో గెలిపించాలని పట్టభద్రులను కోరిన పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత రెడ్డి విజేందర్ రెడ్డి, గాజుల శివ శంకర్, అమ్ముల బిక్షపతి యాదవ్, కాసరవు శ్రీనివాస్ కొండల్ రెడ్డి మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కే పట్టంగట్టాలి

## పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పట్టంగట్టాలని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రైవేట్ టీచర్లతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 56 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని, మరిన్ని ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు పాటుపడు తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టభద్రులు మద్దతు తెలపాలని, అందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని ఆయన కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులను నిలపలేని బీఆర్ఎస్ కాంగ్రెస్ పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మహేశ్



కుమార్ గౌడ్ విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం బీఆర్ఎస్ బీజేపీ పార్టీలు దోస్తీ కట్టాయని ఆయన విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల మాదిరిగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరోక్షంగా బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి మద్దతిస్తోందని ఆయన విమర్శించారు. బీఆర్ఎస్,బీజేపీ కుట్రలను పట్టభద్రులు చిత్తు చేయాలని ఆయన కోరారు. బీజేపీ నాయకులకు మతం పేరిట రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ధి పొందడం ఆనవాయితీగా మారిందని ఆయన విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ దుకాణం బంద్ అయిందన్నారు. బీసీల గురించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. అభివృద్ధిని చూసి ఓట్లేయండి.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత 15 నెలలుగా మనం చేసిన అభివృద్ధి పనులు చూసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓట్లేసి గెలిపించాలన్నారు. బీజేపీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగానే 35 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని ఆయన చెప్పారు. ప్రతిపక్షాలు మాయమాటలకు మోసపోవద్దని, అభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మద్దతు తెలపాలని మంత్రి ప్రభాకర్ కోరారు. బీఆర్ఎస్ పాలనలో ఊసే లేని ఉద్యోగాలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో నిరుద్యోగ యువతకు తీరని అన్యాయం జరిగిందని, ఉద్యోగాలు కల్పించాలన్న సోయి కేసీఆర్ సర్కార్ కు లేకుండా పోయిందని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోగానే 35 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించిందని ఆయన గుర్తు చేశారు. నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తిమ్మాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్, బండారి రమేశ్ గౌడ్, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, పోలు రమేశ్, రాములు యాదవ్, ఆశిఖ్ పాషా, ఎస్. లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగులకు మనోవికాసంకేంద్రాల నిర్వహణకు మరిన్ని సౌకర్యాలు

## విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా

మానకొండూర్,ప్రభాతవార్త:

భవిత కేంద్రాల ద్వారా దివ్యాంగ చిన్నారుల్లో మనోవికాసం అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవితా కేంద్రాలలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా అన్నారు. మంగళవారం మానకొండూరులోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆవరణలో ఉన్న భవిత కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి విద్యాశాఖ ప్రభుత్వ కార్యదర్శి యోగిత రానా సందర్శించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలోని సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. భవితా కేంద్రాల నిర్వహణకు కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. దివ్యంగా విద్యార్థులతో ముచ్చటించారు. టీచింగ్ మెటీరియల్ ను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో గల రాష్ట్రంలోని అన్ని భవిత కేంద్రాల్లో ఒకే టైం టేబుల్, సిలబస్ ను నిర్ణయించి అమలు చేస్తామని అన్నారు. భవితా కేంద్రంలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ప్రత్యేక డైరీని నిర్వహించాలన్నారు. అవసరమైన టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ సమకూరుస్తామని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపున భవిత కేంద్రాల్లో రెయిలింగ్ తో కూడిన ర్యాంపులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి భవితా కేంద్రంలో అక్కడ పనిచేస్తున్న సిబ్బంది వివరాలతో కూడిన బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైన కేంద్రంలో స్పీచ్ థెరపిస్టుని నియమించుకోవాలని, అవసరమైన సౌకర్యాలను సమకూర్చుకోవాలన్నారు. భవిత కేంద్రం పరిధిలోని వి.వోలు సందర్శించి సేవలను పరిశీలించాల న్నారు. అన్ని భవిత కేంద్రాలకు రంగులు వేయించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. అవసరమైన చోట స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లను నియమించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు...దివ్యాంగుల పునరావాస కేంద్రం పరిశీలన...జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని నూస్లాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని ప్రభుత్వ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్ పమేలాసపతి తో కలిసి సందర్శించారు. పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ఏయే కారణాలవల్ల పిల్లలను పునరావాస కేంద్రానికి పంపిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది బోధిస్తున్న అంశాలను, ఫీల్డ్ సిబ్బంది తీసుకుంటున్న చర్యలను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు...లక్ష్యం దిశగా ముందుకు సాగాలి... కరీంనగర్ లోని మల్కాపూర్ రోడ్ లో గల ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలను విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి సందర్శించారు. పాఠశాలలోని కంప్యూటర్ గదిని, తరగతి గదులు, విద్యార్థుల హాస్టల్ సముదాయం, డైనింగ్ హాల్ పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఆత్మవిశ్వాసం ముందు వైకల్యం అడ్డురాదని అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన తబలా వాయిద్యం పాటలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, విద్యాధికారి జనార్ధన్, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి తదితరులు పాల్గొన్నారు..






# పోలింగ్ రోజు ప్రైవేటు విద్యాలయాలకు సెలవు ఇవ్వండి

## కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సంజయ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఈనెల 27న గ్రాడ్యుయేట్స్ ఎన్నికలకు సంబంధించి విలువైన ఓటు హక్కును వినియోగించుకునేందుకు పట్టభద్రులు అందరికీ అవకాశాన్ని కల్పిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ క్యాజువల్ లీవ్ ను మంజూరు చేసిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం సంజయ్ కరీంనగర్ లో మీడియాతో మాట్లాడుతూ చాలా కళాశాలల్లో, పాఠశాలల్లో ఓటు హక్కు కలిగిన సిబ్బందికి కొన్ని గంటలు మాత్రమే పర్మిషన్ ఇస్తామని చెబుతున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. కచ్చితంగా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు యాజమాన్యాలు ఓటు కలిగిన సిబ్బందికి రోజంతా సెలవు దినాన్ని ప్రకటించాలన్నారు. వారికి ఏడాదిలో అందించే సిఎల్ లకు వీటికి సంబంధం లేకుండానే అదనంగా పోలింగ్ రోజు సెలవు దినంగా అవకాశాన్ని ఇవ్వాలని కోరారు. ఎక్కడైనా పట్టబద్రులు సిబ్బందికి ఉన్నచోట ఇబ్బంది కలిగిస్తే నేరుగా బిజెపి నాయకులకు కార్యకర్తలకు ఫిర్యాదు చేయండన్నారు. ఆ కళాశాల యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకుంటమని, ఓటు ప్రజాస్వామ్యం కలిగించిన హక్కు అన్నారు. ఓటు హక్కు వినియోగించుకోకుండా ఆపే అధికారం ఎవరికి లేదన్నారు...

# మృతుడి కుటుంబాన్నికి అండగా నిలిచిన స్నేహితులు..

మానకొండూర్, ప్రభాతవార్త

మానకొండూరు గ్రామానికి చెందిన కట్టుకోజుల హరి ప్రసాద్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం మృతి చెందిన హరి ప్రసాద్



బాల్యమిత్రులు 1990 91 సంవత్సరం పదవ తరగతి చదివిన స్నేహితులు అందరూ కలిసి కుటుంబాన్ని పరామర్శించి 10 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. స్నేహితుని కుటుంబానికి అండగా మేమున్నామంటూ ఆర్థిక సహాయం అందజేసిన బాల్య మిత్రులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గసిగంటి మల్లికార్జున్, గుర్రం అశోక్ గౌడ్, కొట్టే రాజు, రాముడి చుక్కయ్య, గర్రెపల్లి సతీష్, వనం కృష్ణమూర్తి, ఆరేపల్లి సునంద్ కుమార్, దాసరి భూమేష్, జెట్టి సంపత్, రంగు ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎక్స్ ప్లోరికాలో క్రీడా వార్షికోత్సవం

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ జ్యోతినగర్ ఎక్స్ ప్లోరిక పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు "స్పోర్ట్స్ స్పార్ట" అనే పేరుతో తిమ్మాపూర్ మండలం అల్గునూర్ లోని పారమిత వరల్డ్ పాఠశాల లో ఘనంగా మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన పాఠశాల డైరెక్టర్ ప్రసాద్ జ్యోతిప్రజ్వలన చేసి, క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులచే నిర్వహించ బడిన కవాతు, విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అందులో భాగంగా విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి వారిని ప్రోత్సహించారు. తల్లిదండ్రులలో ఉల్లాసాన్ని నింపే ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు వారి నానమ్మలు ,అమ్మమ్మలు, తాతయ్యలు ఆటలు ఆడుతుంటే సంతోషంతో కేరితంతలు కొట్టారు. ఈ సందర్భంగా క్రీడాకార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులను వారి కుటుంబ సభ్యులను,క్రీడలలో గెలుపొందిన వారిని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్. ఇ. ప్రసాద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన , అనూకర్ రావు, రష్మిత, రాకేశ్,ప్రాచీ, వినోద్ రావు, రమణ, హన్మంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శర్మిష్ట, వ్యాయామ ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .



## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం కరీంనగర్ –



ఆదిలాబాద్ – నిజామాబాద్ – మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఆ గ్రామ కాంగ్రెస్ నేతలైనా మాజీ సర్పంచ్ పానుగంటి మధుకర్, మాజీ ఉప సర్పంచ్ దుర్గం బిక్షపతి, నేతలు చెపురి రాజు, ఎరుకొండ మోహన్, తాళ్ళపల్లి సమ్మయ్యలు జోరుగా ప్రచారం నిర్వహించారు.

## శివరాత్రి కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైన వీణవంక శివాలయం...

### -- నేటి నుండి శివరాత్రి మహోత్సవాలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రములోని శివాలయంలో నేటి నుండి రెండు



రోజుల పాటు జరిగే శివరాత్రి కళ్యాణ మహోత్సవానికి శివాలయాన్ని మంగళవారం ఆలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యుత్ అలంకరణతో 2 వేల మందికి భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రామిడి శ్రీనివాస్ తెలిపారు. ఇదిలా ఉండగా వీణవంక మండలంలోని చల్లూరు మహా లింగేశ్వర స్వామి ఆలయం, నర్సింగాపూర్ లోని ఉమా మహేశ్వర ఆలయం, ఘన్ముకులలోని శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలు నిర్వహించబడతాయని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

## జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్నకు ఘన సన్మానం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం ను మంగళవారం పాత వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎండి. సలీం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ మాజీ కార్యదర్శి ఎగ్గని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డిని గెలిపించాలి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపించాలని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు కోరారు. జమ్మికుంట పట్టణంలోని



కొత్తపల్లిలోని పలు వార్డులలో జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆద్వర్యంలో కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పట్టభద్రుల ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, జోరుక శ్రీను, గుర్రం పరుశురాములు, అవంచ వెంకటేష్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డుకు వరుసగా ఐదు రోజులు సెలవు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మార్కెట్ యార్డుకు వరుసగా ఐదు రోజులు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్. మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు. 26న బుధవారం మహా శివరాత్రి సందర్భంగా సెలవు, 27న గురువారం జాగరణ సందర్భంగా సెలవు, 28న శుక్రవారం అమావాస్య సందర్భంగా సెలవు, మార్చి 1న శనివారం సెలవు, మార్చి 2న ఆదివారం సాధారణ సెలవు ఉన్నట్లు, వరుసగా ఐదు రోజులు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి మల్లేశం తెలిపారు. మార్చి 3న సోమవారం మార్కెట్ పున:ప్రారంభం అవుతుందని రైతులు, వ్యాపారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు.

## కమలాపూర్ జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ లో పఠనోత్సవ కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ (బాలురు) 2 రోజుల పఠనం, రచన, గణిత ఉత్సవాన్ని నిర్వహించింది. సమీప గ్రామాల విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. వారి అక్షరాస్యత, సంఖ్యా, సమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రదర్శించారు. విజేతలకు బహుమతులు, ధృవపత్రాలు అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) కమలాపూర్ నందు రెండు రోజుల పాటు పాఠశాల సముదాయ పరిధిలోని వివిధ గ్రామాల నుండి ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలల 2 నుండి 5 తరగతులు చదివే విద్యారులకు పఠనోత్సవం, లేఖనోత్సవం, గణిథోత్సవ్ అనే రెండు రోజుల పఠనం, రచన గణితాలను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పఠనోత్సవ, లిఖితోత్సవ, గణితోత్సవాల పేరుతో పఠన, లేఖన, అంకగణిత పరీక్షలను నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతులు, ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో అక్షరాస్యత, సంఖ్యా, విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడం కోసం ఈ పఠనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీస రాజమల్లయ్య, మల్లిక్ , సునీత, వీరబ్రహ్మేంద్రచారి, భాస్కర్, రఘుపతి జ్యోతి, సువర్ణ, పద్మ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# హుజూరాబాద్ వార్త



## కమలాపూర్ లో పోలింగ్ స్టేషన్, అంగన్‌వాడి సెంటర్ ను తనిఖీ చేసిన ఎంపిడివో, సిఐ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గుండె బాబు, సిఐ హరికృష్ణతో కలిసి జెడ్‌పిహెచ్ఎస్ కమలాపూర్ బాలికల ఉన్నత పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఫిబ్రవరి 27 న రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈ పాఠశాల పోలింగ్ స్టేషన్‌గా పనిచేస్తుంది. ఓటర్లకు సజావుగా ఓటింగ్ అనుభవాన్ని పోలింగ్ సిబ్బందికి సరైన ఏర్పాట్లను నిర్ధారించడానికి వారు పోలింగ్ స్టేషన్ యొక్క సౌకర్యాలను సమీక్షించారు. సీటింగ్, లైటింగ్, పారిశుధ్య సౌకర్యాలతో సహా పోలింగ్ నిర్వహణ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి సరైన సౌకర్యాలు ఉన్నాయా లేవా అదే విధంగా ఓటర్లు ఏ మాత్రం ఇబ్బంది పడకుండా ఓటు వేసే విధంగా అక్కడ సౌకర్యాల ఏర్పాటు గురించి పరిశీలన చేసి తగు సూచనలు చేశారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్న అంగన్‌వాడి సెంటర్‌ను కూడా అధికారులు తనిఖీ చేశారు. అంగన్‌వాడి కేంద్రాలు పిల్లలు, గర్భిణీ స్త్రీలకు పోషణ, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి ముఖ్యమైన సేవలను అందిస్తాయి. అవసరమైన పోషక ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా కేంద్రంలోని పిల్లలకు అందించే ఆహారాన్ని అధికారులు సమీక్షించారు. ఇంకా అధికారులు పాఠశాలలోని విద్యార్థుల విద్యా పనితీరు, నైపుణ్యాలను అంచనా వేశారు. పాఠశాల వసతులు కల్పించడంలో మంచి అవగాహన పొందడానికి వారు విద్యార్థులు, ఉపాధ్యాయులతో సంభాషించారు.



## ఎమ్మెల్సీ ఎలక్షన్స్ దృష్ట్యా ఇద్దరి కంటే ఎక్కువ గూమికూడరాదు

### -- ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్

బోయినిపల్లి, ప్రభాత వార్త:

ఈనెల 27 వ తేదిన ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ఉన్నందున బోయినిపల్లి మండల పరిధిలో 163సెక్షన్ (144 సెక్షన్) అమల్లోకి వచ్చిందని, కావున మండలంలో ఇద్దరు కంటే ఎక్కువ గుమికూడి ఉండరాదని, ఎలాంటి గొడవలు చేసుకోకూడదని ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ... ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు తమ వెంట సెల్ ఫోన్ గాని, అగ్గిపెట్టెలు గాని లైటర్స్ గాని ఇంకు పెన్నులు గాని ఇంకు బాటిల్స్, వాటర్ బాటిల్స్ తీసుకురావద్దని, బోయినిపల్లి జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్ చుట్టుపక్కల కూడా 163 సెక్షన్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని హెచ్చరించారు.




## పట్టభద్రులకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి...

మానకొండూర్, ప్రభాతవార్త :

నియోజకవర్గంలోని పట్టభద్రులకు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్వయంగా ఫోన్ చేసి జరగనున్న పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికే ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, మండల అధ్యక్షులు రవీంద్ర చారి, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి, ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మన్మధ రెడ్డి, కోంద్ర సురేష్, పవన్ కుమార్, పాల్గొన్నారు

# అభివృద్ధి పనులను మార్చి 20 లోపు పూర్తి చేయాలి

-టిబి అనుమానితులందరికీ నిర్ధారణ పరీక్షలు జరిగేలా చూడాలి
-ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య మరింత పెంచాలి
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
-రామగుండం నగరంలో కలెక్టర్ విస్తృత పర్యటన

గోదావరిఖని, ప్రభాతవార్త:
రామగుండం కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు మార్చి 20లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. టియూఎఫ్ఐడిసి క్రింద రామగుండం నగరంలోని లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ ప్రాంతాల్లో 29 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను, 5 కోట్లతో సింగరేణి ఆఫీస్ నుంచి బస్ డిపో వరకు జరుగుతున్న డ్రెయిన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, మార్చి 20 లోపు ఈ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం అడ్డగుంట పల్లెలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. అర్బన్ ప్రైమరీ సెంటర్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు ఎప్పుడు జరుగుతాయో అంచనా వేస్తూ వివరాలు నమోదు చేయాలని, ప్రసవానికి సమీపంలో గల గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రతిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో టిబి అనుమానితులందరికీ నిర్ధారణ పరీక్షలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఎన్‌సిడి సర్వే పూర్తి చేసి అభా కార్డులను జనరేట్



చేయాలని అన్నారు. అనంతరం రామగుండం నగర పురపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టీబీ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఒకేసారి జనం అధికంగా గుమి కూడ కుండా, ప్రణాళిక బద్ధంగా అనుమాని తులందరికీ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి మణికేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి వద్ద భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించేందుకు గోదావరి నదికి వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి, సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు డిమాండ్ చేశారు. గోదావరిఖనిలోని టిడిపి టిఎన్‌టియుసి కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నదిలో నీరు లేదని, దీంతో స్నానాలకు వచ్చే భక్తులు అనేక ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, తక్షణమే ఎల్లంపల్లి నుంచి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యేగా గెలిచి 47 సంవత్సరాలు పూర్తి చేసుకొని 48వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ఆయనకు రామగుండం తెలుగుదేశం పార్టీ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ముదిగంటి దామోదర్ రెడ్డి, పెగడపల్లి రాజనర్సు, గుండబోయిన ఓదెలు, చిటికెల రాజలింగం, బెక్కం వీరేందర్, ఏల్పుకొండ నరసయ్య తదితరులున్నారు.

## విశ్వభారతిలో ఘనంగా ఫేర్వెల్ డే

గోదావరిఖని, ప్రభాతవార్త:




ఎన్టీపీసీ విశ్వభారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నవోదయ హై స్కూల్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్, విశ్వభారతి హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలుకుతూ మంగళవారం ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలను నిర్వహించారు. విశ్వ భారతి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్ అధ్యక్షతన ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ హెడ్మాస్టర్ నోయల్ జోసఫ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్ట పడి చదువుకొని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులు గురువులకు కృతజ్ఞతా భావంతో సత్కరిస్తూ వారికి బహుమతులు ప్రదానం చేశారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, ఇన్‌ఛార్జిలు జగన్, మధుకర్, ఆశాలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

## ఘనంగా అవతార్ మెహర్ బాబా జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:
అవతార్ మెహర్ బాబా జన్మదిన వేడుకలను గోదావరిఖని అడ్డగుంటపల్లిలో గల బాబా మందిరం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా కళ్యాణ్ నగర్, లక్ష్మీనగర్, మేదర్ బస్తీ చౌరస్తా మీదుగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం బాబా మందిరం వద్ద జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి, బాబా చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. తదనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల రాజ్‌కుమార్, గట్ల రమేష్, ఎండి.ముస్తాఫా తదితరులున్నారు

## ఇన్నోవేటివ్ ఫార్మర్ పురస్కారం అందుకున్న పెద్దపల్లి జిల్లా రైతు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




పెద్దపల్లి జిల్లా కాసుపల్లి గ్రామానికి చెందిన రైతు ఎర్రం మల్లారెడ్డి ఇన్నోవేటివ్ ఫార్మర్ (వినూత్నమైన రైతు) పురస్కారం అందుకున్నాడు. వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల రంగంలో ఆయన చేసిన గణనీయమైన కృషికి భారత వ్యవసాయ పరిశోధన సంస్థ 202425 సంవత్సరానికి గాను ఇన్నోవేటివ్ ఫార్మర్ పురస్కారం అందించింది. ఈ నెల 22న ఢిల్లీలోని పూస కృషి విజ్ఞాన మేళాలో భారత వ్యవసాయ పరిశోధన సంస్థ ఢిల్లీ డైరెక్టర్ శ్రీనివాస రావు చేతుల మీదుగా రైతు ఎర్రం మల్లారెడ్డి ఈ పురస్కారం అందుకున్నాడు. ఈ పురస్కారం అందుకున్నందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు రైతు మల్లారెడ్డిని అభినందించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

ప్రభాతవార్త ఎలిగేడు:



ఉమ్మడి మెదక్ ఆదిలాబాద్ కరీంనగర్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసిల్దార్ బషీరుద్దీన్ ఎంపీడీవో భాస్కర్ రావులు అన్నారు మంగళవారం ఎలిగేడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించారు గురువారం జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలిగేడు మండలంలోని 882 మంది పట్టభద్రులు 13 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు ఏర్పాట్లను పరిశీలించారు వీరి వెంట ఎంపీ ఓ అరీఫ్ హుస్సేన్ కాంప్లెక్స్ హెచ్ఎం గంధ్ర దేవేందర్ రావు పంచాయతీ కార్యదర్శి అంజలీలు ఉన్నారు

పెద్దపల్లి వార్త

## బహుజన ముద్దుబిడ్డ ప్రసన్న హరికృష్ణ గౌడ్ ను గెలిపించండి

-బీఎస్పీ జిల్లా కార్యదర్శి కాంపల్లి బాబు


ప్రభాతవార్త ఎలిగేడు:



బహుజన్ సమాజ్ పార్టీ బలపరిచిన బీసీ బిడ్డ మెదక్ ఆదిలాబాద్ కరీంనగర్ నిజాంబాద్ పట్టభద్రుల అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గౌడ్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాటకారి సాయన్న ముదిరాజు లకు పట్టభద్రులు టీచర్లు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఎస్పీ జిల్లా కార్యదర్శి కాంపల్లి బాబు అన్నారు మంగళవారం ఎలిగేడు మండలం శివ పల్లి నర్సాపూర్ ఎలిగేడు సుల్తాన్పూర్ గ్రామాల్లో బద్రులు టీచర్లను కలిసి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ పేద కుటుంబం నుండి ఉన్నత చదువులు చదివి అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయికి ఎదిగి నిరుద్యోగ టీచర్ల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన వ్యక్తులు ప్రభుత్వాన్ని నిలదీసి సమస్యలను పరిష్కరించే దమ్మున్న ప్రసన్న హరికృష్ణ గౌడ్ యాటకారి సాయన్నలకు ఓట్లు వేయాలని కోరారు నిరుద్యోగుల గొంతును శాసనమండలిలో వినిపించేందుకు తన 19 సంవత్సరాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి బహుజన వర్గాల ఆశాకిరణంగా నిలబడ్డ వీరిని బహుజన పట్టభద్రులు బహుజన టీచర్లు గెలిపించాలని కోరారు.బహుజన సమాజ్ పార్టీ బలపరిచిన బహుజన బిడ్డలు ఒకవైపు మేధావి వర్గం అని చెప్పుకునే పట్టభద్రులు టీచర్లు ఎవరికి ఓటు వేస్తారో నిర్ణయం తీసుకునే సమయం ఆసన్నమైంది అన్నారు బీఎస్పీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి మాజీ బీఎస్పీ యక్షుడు రాజు పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్ సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు బోయిన్ రంజిత్ సీనియర్ నాయకులు నంబయ్య ఇరగరాల సాగర్ లు పాల్గొన్నారు.

## ఆదాయ పన్ను ప్రణాళికలపై అవగాహన సదస్సు

గోదావరిఖని, ప్రభాతవార్త:
సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆదాయపు పన్ను ప్రణాళికలపై, ఐసిఐసిఐ బ్యాంక్ టాక్స్ ప్లానింగ్‌పై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్ హాజరయ్యారు. సింగరేణి ఉద్యోగుల ఆదాయపు పన్ను మినహాయింపు ప్లానింగ్ ఏవిధంగా చేసుకోవాలో తెలిపారు. ఉద్యోగులు ఏదైనా లోన్స్ , వ్యక్తిగత లోన్స్, హౌసింగ్ లోన్స్, ఎడ్యుకేషన్ లోన్స్ ఇతర లోన్స్ తీసుకున్నప్పుడు దానిని ట్యాక్స్ నుండి మినహాయింపు పొందుటకు చేపట్టాల్సిన ప్రణాళికలు తెలిపారు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్లను అనుసరించి పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించడానికి జీతం ఆదాయంపై పన్ను మినహాయింపులను, పాత పన్ను, కొత్త పన్ను విధానంలో భేదాలను వివరించారు. పాత ఆదాయ పన్ను స్లాబ్, నూతన ఆదాయ పన్ను స్లాబ్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, సీనియర్ పిఓ హనుమంత రావు, సారంగపాణి, ఐసిఐసిఐ బ్యాంక్ జోనల్ హెడ్ సతీష్ పాల్ రెడ్డి, రీజియనల్ హెడ్ రవీందర్ రావు, బ్రాంచ్ మేనేజర్ హుస్సేన్, సిఎ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## రామడుగులో వెన్న రాజ మల్లయ్య ఎమ్మెల్సీ ప్రచారం

రామడుగు ప్రభాతవార్త

కరీంనగర్ ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రసీనియర్ నాయకులు వెన్న రాజమల్లయ్య ప్రచారాన్ని నిర్వహించారు



ఈ మేరకు ఆయన పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్ట బద్రులను స్వయంగా కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును నరేందర్ రెడ్డి కి వేయాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ నిర్మూలన కోసం జాబ్ క్యాలెండర్ను విడుదల చేసిందని అన్నారు బడుగు బలహీన వర్గాలకు నిరుద్యోగులకు కాంగ్రెస్ సర్కార్ అండగా నిలుస్తుందని అన్నారు ప్రతి పట్టభద్రుడు మొదటి ప్రాధాన్యత ఓటును నరేందర్ రెడ్డి కి వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల దేవేందర్ మహమ్మద్ షాబుద్దీన్ మహమ్మద్ భాష శనిగారపు నరసయ్య మారుతి తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాల దరఖాస్తు గడువు పొడగింపుప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్

చొప్పదండి ప్రభాతవార్త



ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ప్రభుత్వం దరఖాస్తు గడువును పొడిగించిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ తెలిపారు ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి లో వంద సీట్లకు ఏడు నుండి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నారు ఈ గడువుఫిబ్రవరి 28 వరకు ఉండగా దరఖాస్తు గడువును ప్రభుత్వం ఈ గడువును మార్చి 10 వరకు పొడిగించారని తెలిపారు అర్హత కలిగిన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు

## విద్యార్థులుశాస్త్ర సాంకేతిక రంగంలో అభివృద్ధిని సాధించాలి

### విద్యాధరి చైర్మన్ జువ్వాడి వెంకటేశ్వరరావు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త

విద్యార్థులు శాసనసంకేతిక రంగంలో అభివృద్ధిని సాధించాలని కరీంనగర్ నగరంలోని వావిలాల పల్లి లో గల విద్యా దరి విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి వెంకటేశ్వరరావు అన్నారు ఈ మేరకు సైన్స్ డే సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన తిలకించి మాట్లాడారు విద్యార్థులు విద్యార్థి దశలోనే అన్ని రంగాలలో అవగాహన ఉండాలని అన్నారు తమ పాఠశాలలో చదివిన విద్యార్థులను అన్ని రంగాలలో శక్తివంతన లేకుండా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు విద్యార్థుల చేత 150 ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనల్లో "ఎనర్జీ ఎఫిషియంట్ స్మార్ట్ సిటీ", అనే ప్రాజెక్ట్ స్మార్ట్ సిటీ లో ఆటోమెటిక్ గా స్ట్రీట్ లైట్స్ నైట్ టైమ్ లో ఆన్ కావడం, డే టైమ్ లో ఆఫ్ కావడం జరుగుతుంది దీనితో పాటు థర్మల్ పవర్ ప్లాంట్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్, డ్రిప్ ఇరిగేషన్, జీవ రసాయాన శాస్త్రాలకు సంబందించిన గుండె పనిచెయు విదానం, రక్త ప్రసరణ వ్యవస్థ, జీర్ణ వ్యవస్థలకు సంబందించిన వర్కింగ్ మోడలస్ ప్రదర్శించారు, ఇవేకాక రకరకాల ప్రాజెకట్లు విద్యార్థులు తయారు చేసి ఉత్సాహంగా పాల్గొని అందరికీ వివరించారు. ఈ సైన్స్ డే ను విజయవంతంగా పూర్తి చేసి సహకరించిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల డైరెక్టర్స్ జువ్వాడి హరి చరణ్ రావు, జువ్వాడి మోనికా రావు అబినందించారు. విద్యార్థులు, తల్లితండ్రులుఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య లను గెలిపించండి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మినారాయణ .

చొప్పదండి ప్రభాతవార్త,

కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టపదుల బిజెపిఅభ్యర్థిగా అంజిరెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కొమురయ్యలను అధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ కోరారు .చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో పట్టభద్రుల ను కలిసి మాట్లాడారు . బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి,



వారి సమస్యలనుగాలికివదిలేసిందన్నారు. అందుకేనిరుద్యోగ పట్టభద్రులు , టీచర్స్ గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తగిన గుణపాఠం చెప్పారని , అభయంతోనే నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ని కొనితెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గత బిఆర్ఎస్ బాటలోనే నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విలసాగరము అంజయ్య బద్దెనపల్లి రాజు రామడుగు ప్రశాంత్ అమరుగంటి మహేష్ రవి పెరుమాండ్ల హరీష్ కోలాపూరి కార్తీక్ మండల సతీష్ కాంతం కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

## సైనిక్ స్కూల్లో అసలేంజరుగుతుంది.

చొప్పదండి ప్రభాతవార్త,

లోపించిన క్రమశిక్షణ విద్యా బోధన అంతంత మాత్రమే సైనిక్ శిక్షణ కూడా అంతే చెడు అలవాట్లకు బానిస అవుతున్న విద్యార్థులు ఎన్ని సంఘటనలు జరిగిన పట్టించుకోని అధికారులు ప్రిన్సిపాల్ డైరెక్టర్ల నిర్లక్ష్యం ఆందోళనలో సైనిక్ స్కూల్ తల్లిదండ్రులు చొప్పదండి ప్రభాతవార్త, కరీంనగర్ జిల్లాకు కూతవీటిలో ఉన్న చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ సాంఘిక సంక్షేమ శాఖ సైనిక్ పాఠశాల అది ఆ పాఠశాలలో తమ పిల్లలను చదివించుకోవాలని మంచి ప్రయోజకులుగా చూడాలని కోరిక విద్యార్థుల తల్లిదండ్రులది కానీ ఈ పాఠశాలలో దానికి భిన్నంగా కొనసాగుతుంది సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో 263 గురుకుల పాఠశాలలో నడుస్తున్నాయి వీటిలో కొన్ని పాఠశాలలు ఉన్నాయి సీఈఓ లు ఉన్నాయి కానీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సైనిక్ పాఠశాల కేవలం ఒక్కటి మాత్రమే ఉన్నది దీనిలో ప్రవేశం పొందాలని తాపత్రయం విద్యార్థుల తల్లిదండ్రులకు నిండుగా ఉంది దీంట్లో ప్రవేశం లభిస్తే తమ పిల్లలు ఉన్నత స్థాయిలో ఉంటారని ఆశ తల్లిదండ్రులది కానీ దానికి విరుద్ధంగా ఈ రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో జరుగుతుంది సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులపై భౌతికంగా దాడులు చేస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి ఎన్ని సంఘటనలు వెలుగు చూసిన గురుకుల అధికారులు మాత్రం ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని గురుకుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ఈనెల 20న పదవ తరగతి విద్యార్థులను ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు చితక బాదినసంఘటన తెలిసిన విషయమే సంఘటన జరిగి ఐదు రోజులు గడుస్తున్న ఉన్నతాధికారులు మాత్రం ఎలాంటి చలనం లేదని తల్లిదండ్రులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు ఈ సంఘటనకు ముందు కూడా పదోతరగతి విద్యార్థులు 8వ తరగతి విద్యార్థులను చితకబాదిన సంఘటన మూడు నాలుగు రోజుల తర్వాత వెలుగు చూసింది ఈ సైనిక్ పాఠశాలలో ఎలాంటి సంఘటనలు జరిగిన ఎవరికి తెలియకుండా గురుకుల సైనిక్ సిబ్బంది గోప్యంగా ఉంచుతున్నారు విద్యార్థులు తల్లిదండ్రులకు తెలిసేసరికి వారు ఆందోళన నిర్వహిస్తున్నారు జిల్లా కలెక్టర్ తహసిల్దార్ తో విచారణ నిర్వహించి సంబంధిత నివేదికను అధికారులకు సమర్పించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం ఈ పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణ రహితంగా మెదులుతున్న పట్టించుకోవడం లేదనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి విద్యార్థులు రాత్రి సమయాల్లో గురుకుల హాస్టల్ వీడి బయటి ప్రదేశాలలో విచ్చలవిడిగా తిరుగుతున్నారని పలువురు స్థానికులు తెలుపుతున్నారు గత సంవత్సరం పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి మద్యం సేవించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి ఈ సైనిక్ పాఠశాలలో అసలేం జరుగుతుందని ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు ఇప్పటికైనా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సైనిక్ పాఠశాల తల్లిదండ్రులు ఉన్నతాధికారులను గురుకుల ప్రిన్సిపల్ కార్యదర్శిని కోరుతున్నారు



## చొప్పదండి వార్త

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి..

మల్యాల, ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివ రామకృష్ణ అన్నారు.. మంగళవారం కళాశాలలో సీనియర్ విద్యార్థులకు జూనియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే మార్చి 5 నుండి 20 వరకు ఇంటర్ పరీక్షలు జరుగనున్న దృష్ట్యా విద్యార్థులు సమయం వృధా చేయకుండా శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు.. ప్రతి విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ కీలకమైనదని, ఇంటర్మీడియట్ తర్వాత తమ భవిష్యత్తును సరైన దారిలో నిర్మించుకునేందుకు విద్యార్థులకు అవకాశ కలుగుతుందన్నారు.. ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.. కార్యక్రమంలో ఆధ్యాపకులు శ్రీవాణి, అత్తినేని శ్రీనివాస్, వేనేపల్లి సంధ్య, మహమ్మద్ నవాబ్, యముల శ్రీనివాస్, గగడం రచన, బాసని నరేష్, పురాణం శ్రీధర్, దమ్మయ్య గారి శ్రీకాంత్, కేశవేని శ్రీనివాస్, నగునూరి పూర్ణిమ, ఆవారీ సంపత్, అక్తరి భాను, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

## పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేత

మల్యాల, ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20 21 నుండి 20 24 వరకు 100 రోజులు పని చేసిన 40 సంవత్సరాలు లోపు గల యువతీ




యువకులకు పుట్టగొడుగుల పెంపకం సంబంధించిన శిక్షణ పూర్తి చేసుకున్న వారికి మంగళవారం మండల రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్ శిక్షణ సర్టిఫికెట్లను అందజేశారు, అంతకుముందు మండలంలోని మ ద్దు ట్ల గ్రామంలో పలు నిర్మాణ పనులను పరిశీలించారు, పోతారం లో ఉపాధి కూలీల ఆధ్వర్యంలో చేపట్టిన కందకాల తవ్వకాలను ఆయన పరిశీలించారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి ఎంపీ ఓ ప్రవీణ్, ఏపీవో శ్రీనివాస్ ఈసీ మనోజ్, టెక్నికల్ అసిస్టెంట్ జలపతి రెడ్డి ,లావణ్య ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు,

## కొండ గట్టుఅంజన్నను దర్శించుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్

మల్యాల, ప్రభాతవార్త

జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం ముత్యంపేట పరిధిలోగప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆల య అర్చకులు శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు,



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించండి

కొనరావుపేట, ప్రభాతవార్త.



పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ కోరారు. బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మరిమడ్ల, వట్టిమల్ల, మామిడిపల్లి, వెంకటరావుపేట, బస్వాయిపేట, కొండాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం బిజెపితోనే సాధ్యమని, బిజెపి అభ్యర్థులను ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు సుధాకర్, జనరల్ సెక్రటరీ బైరగోని సురేష్, మాజీ జడ్పిటిసి పల్లం అన్నపూర్ణ, కిసాన్ మోర్చ జిల్లా నాయకులు జింక వెంకటి, దడిగే గంగయ్య, అభిషేక్, విజయ్, దండు శేఖర్, రాజు, లచ్చి రెడ్డి, రాజు తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను సందర్శించిన నాబార్డ్ అధికారులు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంకు భారతదేశంలో గొప్ప స్థానాన్ని సాధించుకుంది. ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, పాలకవర్గం ఆధ్వర్యంలో వేములవాడ సొసైటీ అంచెలంచలుగా ఎదుగుతూ అందరి మన్ననలు పొందుతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను నాభార్డు అధికారులు సందర్శించారు. నాబార్డు సంస్థ దేశంలో 30 సంఘాలను ఎంచుకోగా, అందులో వేములవాడ సొసైటీ ప్రత్యేక స్థానం దక్కించుకుంది. ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, పాలకవర్గం సభ్యులను మంగళవారం నా బార్డు అధికారులు వ్యాపార అభివృద్ధి, ప్రణాళిక కొరకు సూచనలు అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ నాస్కబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు, నాబార్డ్ అధికారులు రమేష్ బాబు, కామేశ్వరరావు, నిధితివారి, ఏజీఎం నాగరాజు, వైస్ చైర్మన్ లక్ష్మికాంత రావు, సురేందర్ రెడ్డి, సంజీవ రెడ్డి, రాజయ్య, చిన్నద రమేష్, ప్యాక్స్ సీఈఓ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ప్రణాళికతో మంచి మార్కులు సాధించాలి

**- డిఐఇఓ వై.శ్రీనివాస్**

**- ఘనంగా క్రీడా, సాంస్కృతిన దినోత్సవ వేడుకలు**

కొనరావుపేట, ప్రభాతవార్త.



విద్యార్థులు క్రమశిక్షణతో ప్రణాళికతో వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డిఐఇఓ) వై.శ్రీనివాస్ అన్నారు. కొనరావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడా, సాంస్కృతి దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆర్.కేదారేశ్వర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా డిఐఇఓ వై.శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు శరత్ హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. తదనంతరం చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు హోరెత్తించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఎగ్జిబిషన్ ప్రారంభం

వేములవాడ, ప్రభాతవార్త.



మహాశివరాత్రి సందర్భంగా వేములవాడ పట్టణంలోని జాతర గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం నాయకులతో కలిసి ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీలించి, సరదాగా ఎక్కారు.

## భక్తులకు అన్నదానం చేయడం ప్రశంసనీయం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు అన్నదానం చేయడం ప్రశంసనీయమని, అన్ని దానాల కన్న అన్నదానం గొప్పదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ వాసవి సేవా సమితి, మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మిగణపతి కాంప్లెక్స్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలకు, నిర్వహకులకు అభినందనలు తెలిపారు.

## విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు పని చేయాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రభుత్వ విప్ చర్చించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రతీ ఒక్కరూ గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, పట్టభద్రుల ఓట్లు అడగాలని సూచించారు. గత ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో అదే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైలుకు ఎదురుగా వెళ్లి డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

**- నా చావుకు ఎవరూ కారణం కాదంటూ సూసైడ్ నోట్**

**- ధర్మారం గ్రామంలో విషాదఛాయలు**

కొనరావుపేట, ప్రభాతవార్త.

రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు కొనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన పొట్ల రాకేష్ (18) అనే డిగ్రీ విద్యార్థి. ధర్మారం గ్రామంలో నివాసముండే పొట్ల బాలమల్లు మంజూల దంపతుల కుమారుడు రాకేష్. హైదరాబాద్‌లోని ఓ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మూడు రోజుల క్రితం ఇంటికి వస్తూ సిరిసిల్ల బస్టాండ్‌లోని ఆటోలో బ్యాగ్ పెట్టాడు. ఆ తర్వాత కనిపించకుండా పోవడంతో తల్లిదండ్రులు సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో రాకేష్ హైదరాబాద్‌లోని కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే ఆత్మహత్యకు ముందు సూసైడ్ నోట్ రాశాడు. అమ్మ, నాన్న నన్ను క్షమించండి. మీరంటే నాకిష్టం. నాకు బతకాలని లేదు. నా చావుకు ఎవరూ కారణం కాదు అని ఆ సూసైడ్ నోట్‌లో పేర్కొన్నాడు. అక్కడి పోలీసులు సూసైడ్ నోట్‌లో రాసిన ఫోన్ నెంబర్ ఆధారంగా తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అయితే రాకేష్ మరణ వార్తతో ధర్మారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కాంగ్రెస్ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలని అభ్యర్థించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జగిత్యాల పార్క్ లో ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు.

## డాక్టరేట్ సాధించిన వేములవాడ వాసి సులక్షణ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



దక్షిణ కాశిగా పేరు గాంచిన వేములవాడ ప్రాంతానికి చెందిన నక్క సులక్షణ ఉస్మానియా యూనివర్సిటీ నుండి గౌరవమైన పీహెచ్డీ పట్టా సాధించారు, హైదరాబాద్ పట్టణం ఆల్వాల్ వెంకటాపురంలో స్థిరపడి సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు



నిర్వహిస్తున్న నక్క సులక్షణ శ్రీ వేంకటేశ చెంపు ప్రబంధాత్మ విశ్లేషణాత్మక అధ్యయనం అనే అంశంపై పీహెచ్డీ సాధించగా, ఓయూ సంస్కృత విభాగం డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ కే వరలక్ష్మి అధ్వర్యంలో, హైదరాబాద్ పట్టణం ఆల్వాల్ వెంకటాపురం వాస్తవ్యులు భర్త శ్రీ చంద్రం ప్రవీణ్ కుమార్ గౌడ్ ప్రోత్సాహం, తండ్రి బాలరాజు, తల్లి విజయలక్ష్మి ఆశీర్వాదంతో డాక్టరేట్ పూర్తి చేసుకోవడం తనకు సంతోషంగా ఉందన్నారు. నగరంలోని సంస్కృత కళాశాలలోనే డిగ్రీ వరకూ చదువుకొని అనంతరం ఉస్మానియా యూనివర్శిటీనుండి ఎంఎ, మరియు ఎంఫిల్ సంస్కృతం, పట్టా సాధించడమే కాకుండా నేడు పిహెచ్డీ సాధించడం సంతోషంగా ఉందన్నారు. కాగా శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం లో రిటైర్డ్ సూపరిండెంట్ గా పనిచేసిన నక్క బాలరాజు పుత్రికనే కావడం గమనార్హం. కాగా వారి సోదరుడు ప్రముఖ కవి, జర్నలిస్ట్ ఎన్. రాజేష్ హర్షం వ్యక్తం చేయగా సంస్కృత కళాశాల విధ్యార్థి, అధ్యాపక బృందం, పాఠశాల ఉపాద్యాయులు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ తిగుళ్ల శ్రీహరి శర్మ, డాక్టర్ వీరగోని చైతన్య గౌడ్ ,పట్టణ ప్రముఖులు నక్క సులక్షణకు అభినందనలు తెలియజేసారు.

# పట్టభద్రులు,ఉపాధ్యాయులు ఆలోచించండి ఆదరించండి

### బిజెపి మంథని అసెంబ్లీ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి పిలుపు

మంథని ప్రభాతవార్త:



పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమురయ్యలకు మంథని నియోజకవర్గ ఓటర్లు సంపూర్ణ మద్దతు తెలిపాలని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు నియోజకవర్గం ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి కోరారు. మంగళవారం ఎమ్మెల్సీ అభ్యర్థుల మద్దతుగా పార్టీ నాయకులతో కలిసి మంథని పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి అభ్యర్థులకు మీ ప్రాధ్యాన్యత ఓటు వేయాలని పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ కు బుద్ధి రావాలంటే ఈఎన్నికల్లో బీజేపీని గెలిపించాలి చట్టసభల్లో మీ తరపున ప్రశ్నించే గొంతులు ఉండాలంటే బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలవాల్సిందే మోసం చేసిన కాంగ్రెస్ కు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఈ గెలుపు చాలా కీలకమాన్నారు. మేదావులంతా తెలంగాణ భవిష్యత్ ను నిర్ణయించే ఎన్నికలు కాబట్టి ఇప్పుడున్న పరిస్థితులను వల్ల భవిష్యత్ కోసం బీజేపీ నీ గెలిపించండి అంటూ 317 జీవో కి వ్యతిరేకంగా బిజెపి పోరాటం చేసింది నీరుద్యోగ సమస్యలపై బిజెపి చేసినా పోరాటాలను ఓటర్లు గమనించాలని అన్నారు. ఆదిశగా మేధవులంతా ఆలోచిస్తారని బిజెపి పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తారని ఆయన అన్నారు. ఓటర్లు అంతా తమ మొదటి ప్రాధాన్యత ఓటును అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్య లకు వేసి మద్దతు ఇవ్వాలన్నారు .ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చల్ల నారాయణ రెడ్డి ,బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి మంథని అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రభారీ నీలకంఠం పాండు ,అసెంబ్లీ కన్వీనర్ బిరుదు గట్టయ్య ,అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ ,మంథని పట్టణ ,మండల అధ్యక్షులు సంతోష్ ,రాజేందర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్ ,మంథని మాజీ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సదాశివ్ , కమాన్పూర్ మండల ఇంచార్జి చిలువేరి సతీష్ సీనియర్ నాయకులు సామల అశోక్ ,నరమళ్ల కృష్ణ,లక్ష్మణ్, ఎడ్ల సాగర్ ,శ్రవణ్,సత్యం,అయింటి మల్లేష్ ,మహేష్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డి గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలి

### జిల్లా ఇంచార్జ్ థామస్

మంథని ప్రభాతవార్త:

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలందరూ కృషి చేయాలని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిల్లా ఇన్చార్జ్ థామస్ అన్నారు. మంగళవారం మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు క్యాంప్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ మంథని నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27 న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సీరియల్ నెంబర్ 2 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులు ముందు ఉండాల న్నారు. అనంతరం మంథని పట్టణంలోని కాకతీయ స్కూల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొంకూర్ అవినాష్ మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్,, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంటారి రాజు, కమాన్పూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ రెబల్,రామగిరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు



మోత్కురి అవినాష్, ముత్తారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భక్కతట్ల వినీత్,మహా ముత్తారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జటోత్ వంశి నాయక్, జ్నక్క రంజిత్, ఎన్ ఎస్ యూ ఐ మంథని అధ్యక్షులు కెక్కర్ల సందీప్,ఎన్ ఎస్ యూ ఐ మంథని మండల అధ్యక్షులు జంజర్ల శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి సిపిఎం పార్టీ మద్దతు

మంథనిరూరల్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేంద్రర్ రెడ్డికి మద్దతు తెలుపుతున్నామని మంగళవారం మంథనిలోనీ ప్రజా సంఘాల కార్యాలయంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 27న జరిగే కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిని ఓడించాలని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఈ సమావేశంలో పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. బిజెపి ప్రభుత్వం గత ఎన్నికల హామీలలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ఉద్యోగాల భర్తీ లో ఘోరంగా వైఫల్యం చెందిందని అన్నారు. ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తుందని లాభాల బాటలో ఉన్న ఎల్ఐసిని వంద శాతం ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవవిలంబిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. విద్యావంతుడు విద్యారంగా సమస్యలు నిరుద్యోగ సమస్యలు ఈ ప్రాంత సమస్యలు శాసనమండలిలో లేవనెత్తి ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కాబట్టి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ పట్టబధ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు బావు రవి, మంథని లింగయ్య, ఎరుగుగురాళ ప్రసాద్, అక్కపాక దుర్గయ్య, గోరెంకల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## మజీద్ కమిటీ ఆధ్వర్యంలో అలై ఉర్సుఉత్సవం

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సోమవారం రాత్రి హజ్రత్ సయ్యద్ షావలి బాబా రహ్మతుల్లా అలై ఉర్సు ఉత్సవం మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జామ మజీద్ , సందల్ షరీఫ్ , ఊరేగింపు పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా గాంధీచౌక్ మీదుగా దర్గా వరకు ఊరేగింపు నిర్వహించి , ఫాతేహఖాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ, మాజీ అధ్యక్షులు మహమ్మద్ సలీం, షేక్ యూసుఫ్, సయ్యద్ సమద్, ఖాదర్ , రఫీ, మునీర్, మజీద్ కమిటీ సభ్యులు పట్టణ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త మృతికి సంక్షేమ నిధి అండ

### అనిల్ కుటుంబానికి లక్ష రూపాయల చెక్ అందజేత

ప్రభాతవార్త ఎలిగేడు:

ఎలిగేడు మండల కేంద్రంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త కవ్వంపల్లి అనిల్ మృతి చెందాడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఎలిగేడు టిఆర్ఎస్ మండల నాయకులు సంక్షేమ నిధికి శ్రీకారం చుట్టారు కార్యకర్తలకు అండగా నిలబడాలని ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టడంపై కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల కోసం పార్టీ బలోపేతం కోసం కృషిచేసి అనారోగ్య కారణాలతో మృతి చెందిన వారికి ఆర్థికంగా అండగా నిలబడాలని ఆశయంతో కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి 50,000 జమ చేసి మంగళవారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మృతునికి మాజీ ఎమ్మెల్యే 50000 సంక్షేమ నిధికి జమ చేయడంతో పెద్ద పెల్లి టిఆర్ఎస్ పార్టీ క్యాంప్ ఆఫీసులో అనిల్ కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును మాజీ ఎమ్మెల్యే దాసరి అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి చంద్రయ్య బాపయ్య నేతరిపోచయ్య వినోద్ లతోపాటు అనిల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మంథని వార్త

## అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

### - మండల వ్యవసాయాధికారి అనూష
### - ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ముత్తారం, ప్రభాతవార్త.



అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి అనూష హెచ్చరించారు. మండలంలోని ముత్తారం, అడవీ శ్రీరాంపూర్, మచ్చుపేట గ్రామా ల్లో గల ఎరువుల దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్లను, బిల్లు బుక్కులను పరిశీలించారు. అదేవిధంగా యూరియా నిలువలు, విక్రయాలను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువులను అధిక ధరలకు అమ్మినట్లయితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులకు ఎరువులను విక్రయించిన సమయంలో తప్పకుండా వారికి రశీదు ఇవ్వాలని సూచించారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన బుర్ర పోచ గౌడ్ ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంగళవారం పరామర్శించారు. ముందుగా పోచగౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య, బిఆర్ఎస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్ తదితరులున్నారు.

## కరెంటు స్తంభాల ఏర్పాటు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని బాపురావు పల్లె ఎస్సీ కాలనీలో మంగళవారం కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసినట్లు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కల్వల శంకర్ తెలిపారు.గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దాసరి శివ గ్రామంలోని మధ్య స్తంభాలు, విరిగిపోయే దశలో ఉన్న స్తంభాలు ఎక్స్టెన్షన్ స్తంభాల సమస్యని ఎన్పీడీసీఎల్ చైర్పర్సన్ దృష్టికి తీసుకువెళ్లడంతో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బేగంపేట గ్రామానికి నలభై విద్యుత్ స్తంభాలు మంజూరైనట్లు తెలిపారు.కార్యక్రమంలో ముత్తె చంద్రమోళి, ఇల్లందుల సంజీవ్, నర్సయ్య ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మపురి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణలో చేసిన అభివృద్ధి ఏమిటో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చెప్పాలని,దేవుడిని పేరు చెప్పి ఓట్లు అడిగే పార్టీ మాది కాదని,చేసిన పనిని చెప్పుకొని ఓట్లు అడిగే పార్టీ మాదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యువతను ఆదుకుంటాం 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పి అధికారంలో కొనసాగడం జరుగుతుం దని, ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వ లేదని,నీళ్లు,నిధులు నియా మకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుంటే అప్పుడు అధికారంలోకి వచ్చిన బి.ఆర్ ఎస్ పార్టీ నిరుద్యోగుల గురించి కనీసం పట్టించుకోలేదని, ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా అధికారంలోకి వచ్చిన 14 నెలల లోపల 56 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని, ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేసి యువతకు అండగా ఉండటం జరుగు తుందని,పట్టభద్రులైన ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆలోచించి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అభ్యర్థి నరేందర్ రెడ్డిది సీరియల్ నెంబర్ 2 పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు పూర్తయిన ఏర్పాటు

ధర్మపురి, ప్రభాతవార్త:



మహాశివరాత్రిఉత్సవాల సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు ధర్మపురి శివారులో గల శ్రీ అక్కపెల్లి రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాల్లో క్యూ లైన్స్ తో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని భావించి దేవాలయంలో సరిపడా ఏర్పాట్లను పూర్తి చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గల శివాలయాల్లో శివరాత్రి ఉత్సవాల కోసం భక్తమండలి సభ్యులు వివిధ ఏర్పాట్ల కోసం సన్నద్ధ మయ్యారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలి

ధర్మపురి ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణ ప్రజలు ఆస్తి పన్నులు, ఇతర పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కోరారు. ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలో అధికారులు, సిబ్బంది



మంగళవారం పలు వార్డుల్లో ఇంటి పన్నులు, ఇతర పన్నులు వసూలు చేయగా కమిషనర్ పలు వార్డులను సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ ఆర్థిక సంబంధించి ఏమైనా సవరణలు చేసుకోవాల్సిన అవసరం ఉంటే మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక రెవిన్యూ కౌంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించాలని అత్యధిక బకాయిలు ఉన్న వారికి నోటీసులు పంపించడం జరిగిందని, చివరగా రెడ్ నోటీసులు పంపించడం జరుగుతుందని , దానికి సైతం స్పందించకుంటే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలందరూ సకాలంలో తమ ఆస్తి పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే రోళ్ళ వాగు పూర్తి కాలేదు

-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి ప్రభాతవార్త :



బీర్పూర్ మండలంలోని రోళ్ళవాగు ప్రాజెక్టు పూర్తికాకపోవడానికి కారణం మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ నిర్లక్ష్యమేనని ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురాక పోవడం వల్లనే ప్రాజెక్టు పూర్తికాలేదని ప్రాజెక్టు పై చర్చకు సిద్ధమా అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ 14 నెలలుగా బయటికి రాకుండా ఉండి ఇప్పుడు కొత్తగా రోళ్ళ వాగు ప్రాజెక్టు పరిశీలించి అశ్రద్ధ చేస్తున్నారని ప్రాజెక్టును పట్టించుకోవడం లేదంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పది సంవత్సరాలు అధికారంలో మంత్రి హోదాలో ఉండి ప్రాజెక్టుకు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకోరాకపోవడం వల్లనే పూర్తి కాలేదని అధికారులు చెబుతున్నారన్నారు. కమిషన్ల ఆలస్యం అవ్వడం తో నిర్మాణాన్ని అశ్రద్ధ చేశారన్నారు. మేడారం రిజర్వాయర్ నుండి కాళేశ్వరం లింక్ 2 దికొండ రిజర్వాయర్ ద్వారా కరీంనగర్, సిద్దిపేట,సిరిసిల్లకు హరీష్ రావు నీటినీ తరలిస్తున్న నోరు మెదపలేదని రైతుల వద్ద నుండి మిల్లర్లు మూడు నాలుగు కిలోల కటింగ్ చేస్తున్నారని రైతులు చెప్తే మంత్రి హోదాలో ఉండి కూడా మిల్లర్లతో మీరే మాట్లాడుకోండి అని నిర్లక్షయంగా సమాధానం ఇచ్చిన నువ్వు ఇప్పుడు రైతుల గురించి మాట్లాడుతున్నావా అని మండిపడ్డారు.గోదావరిలో నీరు లేక పోవటంతో రైతుల సాగుకు ఇబ్బంది పడతారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఒక టిఎంసి నీటిని గోదావరిలోకి విడుదల చేసి లిఫ్ట్ పై ఆధారపడ్డ రైతాంగాన్ని ఆదుకున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ హయంలోనే రోళ్ళ వాగుకు ప్రాజెక్టు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకొచ్చి ప్రాజెక్టు పూర్తి చేస్తామని రోళ్ళ వాగు ప్రాజెక్టుపై చర్చకు సిద్ధమా అని డేటు టైము చెప్పాలని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు అరవింద్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ కస్తూరి హరికిరణ్,నెరెల్ల మహేష్,నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికైన ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం జగిత్యాల జిల్లాలో బీర్పూర్ మండలం నుండి రాష్ట్రస్థాయిలో సైన్స్ సెమినార్ కు ఎంపికయ్యారు. ఎస్ సి ఈ ఆర్ టి హైదరాబాద్ నేషనల్ సైన్స్ డే ,సైన్స్ సెమినార్ నిర్వహించిన సైన్స్ ఇన్ అవర్ వరల్డ్ థీమ్ లో సబ్ థీమ్ అయినా (ఫుడ్ ఎడ్యుకేషన్ ఫర్ వెల్ బీయింగ్ ఆఫ్ ద స్టూడెంట్స్ రోల్ ఆఫ్ ద టీచర్) బీర్పూర్ మండలానికి చెందిన జూపాక సుదర్శన్ ప్రధానోపాధ్యాయుడు "గుడ్ ఎడ్యుకేషన్ గుడ్ ఫుడ్ ఫర్ స్టూడెంట్స్ రోల్ ఆఫ్ ద టీచర్" టైటిల్ అఫ్ ద టాపిక్‌ను సమర్పించినందుకు గాను ఎస్‌సిఈఆర్‌టి హైదరాబాద్ విద్యాసంస్థ ఎంపిక చేసి సమాచారాన్ని పంపడం జరిగిందని జిల్లా విద్యాధికారి రాము ద్వారా సమాచారాన్ని తెలిసిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడిని జిల్లా విద్యాధికారి రాము మరియు జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మండల విద్యాధికారి ఎస్.నాగభూషణం అభినందించారు, సైన్స్ సెమినార్ లోఎంపికైన ప్రదనోపాధ్యాయునికి ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# ధర్మపురి వార్త

## వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా


గొల్లపల్లి ప్రభాతవార్త :



విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ ను సరఫరా చేస్తామని గొల్లపల్లి విద్యుత్ ఏ డి ఈ వరుణ్ కుమార్ అన్నారు.రానున్న వేసవి సందర్భంగా అధిక విద్యుత్ వాడకం దృష్ట్యా సమ్మర్ యాక్షన్ ప్లాన్లో భాగంగా మెరుగైన విద్యుత్ సరఫరా చేయుటకు గొల్లపల్లి మండలంలోని బిబిరాజ్ పల్లి లో నూతనంగా 1.25 కెవి సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేశారు. సుమారు లక్ష యాభై వేల ఖర్చుతో విద్యుత్ శాఖ ద్వారా ఏర్పాటు చేసి మంగళవారం రోజున ప్రారంభం చేశారు వినియోగదారులకు విద్యుత్ భద్రత, పొదుపు సూచనలు రైతులకు మోటార్ల వద్ద కెపాసిటర్ ఏర్పాటు చేయడం వల్ల కలిగే లాభాల గురించి ఏడిఈ వివరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఏఈ రాకేష్ కుమార్ సిబ్బంది రమణ, శ్రీనివాస్ ,మారుతి గ్రామస్తులు పాల్గొన్నారు

## ఉత్సవ విగ్రహాలను బహుకరించిన జిరెడ్డి అనుష మహేందర్ రెడ్డి దంపతులు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతా రామాంజనేయస్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం జరుపుటకు నిరంతర సామాజిక సేవ దృక్పథం కలిగిన జీరెడ్డి అనుష మహేందర్ రెడ్డి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు సంప్రదించగా శివ పార్వతుల ఉత్సవ విగ్రహాలను ఆలయమునకు బహుకరించడం జరిగింది,ఈసందర్భంగా వారు మాటాడుతూ, మా వివాహ వార్షికోత్సవం రోజున శివపార్వతుల విగ్రహములను బహుకరించడం,పట్ల సంతోషం వ్యక్తం చేస్తు, ఆ దేవుని దీవెనలు మా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని కాగా ఉత్సవ విగ్రహాలు బహుకరించినందుకు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు జీరెడ్డి అనూష మహేందర్ రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సీతారా మాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## శివరాత్రికి ముస్తాబైన ఎన్గల్ శివాలయం

చందుర్తి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చందుర్తి మండలం ఎన్గల్ శివాలయం ముస్తాబైంది, ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరీ కరించారు, ప్రతి సంవత్సరం శివాలయంలో పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తారు, గ్రామంలో పెద్ద యువకులు శివ దీక్షను చేపట్టారు, మహాశివరాత్రి సందర్భంగాబుధవారం ఆలయంలో అభి షేకాలు,శివార్చన,దీపారాధన కార్యక్రమాలను నిర్వహించనున్నారు.భక్తులకు చలవ పందిళ్లు, మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. గురువారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు.

# కాంగ్రెస్ పార్టీ అబద్దాల పునాదులపై పాలన సాగిస్తుంది

**- సిఎంగా రేవంత్ రెడ్డి చివరి వాడు.. బిఆర్ఎస్‌ను జనం మర్చిపోయారు**

**-మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





అటు దేశంలోను, ఇటు రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీకి ఇక భవిష్యత్తు లేదని, రాష్ట్రంలో అబద్దాల పునాదులపై పాలన కొనసాగిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి, ఈ రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రి అని, 10సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో కుటుంబ పాలన రాజ్యామేలిందని, జనం ఆ పార్టీని ఏనాడో మర్చిపోయారని, యావత్తు భారతదేశం భారతీయ జనతా పార్టీ ప్రధాని మోడి సుపరిపాలనపై మక్కువ చూపుతున్నారని, ప్రపంచ దేశాలకు నేడు భారతదేశం పెద్దన్న పాత్ర పోషిస్తుందని మాజీ మంత్రి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఆశేశంగా తరలివచ్చిన పట్టభద్రులను ఉద్దేశించి ఈటల రాజేందర్ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. పట్టణంలోని మధువాని గార్డెన్‌లో నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల ్లందకుంట, కమలాపూర్ మండలాల నుండి తరలివచ్చిన బిజెపి పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు, పట్టభద్రులను ఉద్దేశించి ఈటల రాజేందర్ మాట్లాడుతూ నాకు వచ్చిన అతికష్టాకాలంలో అండగా నిలిచింది.. హుజురాబాద్ గడ్డ ప్రజలని, నేను పనుల ఒత్తిడి వలన అతి పెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజ్‌గిరి కావడంతో, అన్ని ప్రాంతాలలో, అన్ని వర్గాల ప్రజలను కలవడానికి సమయం పట్టిందన్నారు. రాష్ట్ర జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అన్ని స్థానాలు, భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలవబోతున్నారని ఈటల ముందస్తుగా జోస్యం చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులేదని, బిఆర్ఎస్ పార్టీని జనం నమ్మరని, రాష్ట్ర ప్రజలు ఇప్పటికే డిసైడ్ అయిపోయారు. హుజురాబాద్ నియోజకవర్గం విషయానికి వస్తే.. 20 సంవత్సరాలు ఆదారించి, గుండెల్లో పెట్టుకున్న ప్రజలు తప్పుడు వాగ్దానాలకు, ముసలి కన్నీళ్లకు చచ్చిపోతామన్న బెదిరింపులకు ఎక్కడో మనస్సు కరిగి, తనను దూరం చేసుకున్నారని, నేను ఎప్పుడు హుజురాబాద్ ప్రజల వెంటే ఉంటానన్నారు. నియోజకవర్గంలో పెనం నుండి పొయ్యిలో పడ్డట్టు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల పరిస్థితులు అగమ్య గోచరంగా మారింద ాన్నారు. ఎన్నికలలో ఓట్లు అడగడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దమ్ములేదు.. కాంగ్రెస్ పార్టీకి ముఖం లేదని ఈటల తీవ్రంగా దుయ్య బట్టారు. ఎమ్మెల్సీ అభ్య ర్థులు కొమురయ్య, అంజిరెడ్డిలను గెలిపించమని, మిమ్మల్ని కోరేందుకు మీ దగ్గరికి వచ్చా.. ఈ గెలుపు రేపటి గెలుపుకు నాందిగా మారుతుందని ఈటల రాజేందర్ అన్నారు.

### 20 సంవత్సరాల పాటు నా వెంట ఉన్న ప్రజల కోసం.. నేను ఇప్పుడు మీ వెంట ఉన్నాను

నాటి కమలాపూర్, హుజురాబాద్ నియోజకవర్గాలలో 20 సంవత్సరాల కాలంలో ఏడు సార్లు నన్ను గెలిపించుకున్న ప్రజలను, నాయకులను రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మీ గెలుపు కోసం వార్డు సభ్యుడు మొదలుకుని, సర్పంచ్ వరకు, ఎంపిటిసి మొదలుకుని, ఎంపిపి వరకు, జెడ్పిటిసి మొదలుకుని, జెడ్పి చైర్మన్ వరకు పిఎసిసి డైరెక్టర్ మొదలుకుని, చైర్మన్ వరకు మీ గెలుపు కోసం నేను ప్రజల వద్దకు వచ్చి, ఓట్లు అభ్యర్థిస్తానని ఈటల రాజేందర్ భారతీయ జనతా పార్టీ 5మండలాలలోని నేతలకు, కార్యకర్తలకు పూర్తి భరోసా ఇచ్చారు. సమస్యలు వస్తే.. పారిపోయేవాడు లీడర్ కాదని, రాజకీయాలు పూలబాట కాదని, ముళ్ల బాట అని ముందడుగు వెయాలన్నారు. నా డిక్షనరీలో నాతో ఈ పని కాదు.. నా ఆరోగ్యం బాగాలేదు.. హాలిడే అన్న పదం మద్యాహ్నం పూట గంటసేపు నిద్ర అనే అలవాటు లేదు.. ఒక రాదు అన్నారు. 365 రోజులు 24/7 మిషన్ మాదిరిగా ప్రజలకు అందుబాటులో ఉంటనన్నారు. నన్ను రాజకీయాలలో ముందుకు నడిపిస్తున్నది.. నా శక్తి, నా వయస్సు.. కాదన్నారు. అది ప్రజల స్పూర్తి అని, ప్రజల అవసరాలు నన్ను ముందుకు నడిపిస్తుందని చెప్పడంతో సభ ప్రాంగణంలో చప్పట్లు మారుమ్రోగిపోయాయి. నన్ను మొన్న గెలిపించిన మల్కాజ్‌గిరి ప్రజలను చూసుకునే బాధ్యత నాపై ఉందన్నారు. సగం హైద్రాబాద్ సిటీ మల్కాజ్‌గిరిలో ఉంటుందని, 29 రాష్ట్రాల ప్రజలు జీవించే మిని ఇండియా అని, అది పేదవాళ్ల అడ్డ అని, అనేక రకాల సమస్యలు ఉంటాయన్నారు. నేను గతంలో ఒకప్పటి మాదిరిగా పదే పదే రాలేనని, మీతోనే ఉంటానని ఈటల రాజేందర్ భరోసా ఇచ్చారు. కరీంనగర్ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతకాని, దిగజారుడు మాటలు మాట్లాడరని, సమస్యల పరిష్కారానికి హామీ ఇస్తారని ఉద్యోగులకు సంకటితంగా మారిన 317 జివో సవరిస్తాననో.. ఉద్యోగులకు బకాయిలో ఉన్న 5డిఏలు అమలు చేస్తాననో.. హెల్త్‌కార్డులు ఎప్పటిలోగో ఇస్తానన్న విషయం, సిపిఎస్ రద్దు విషయం ఇవ్వలని ముఖ్యమంత్రికి ఉద్యోగులను ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని ఈటల రాజేందర్ సూటిగా ప్రశ్నించారు. టీచర్ ఎమ్మెల్సీగా ఫలానా అభ్యర్థికి ఓటు వేయమని కోరే మొఖం కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. రాష్ట్రంలో కెజిబివి టీచర్ల బాధలు, నాన్ టీచింగ్ సమస్యలు, మోడల్ స్కూల్ ఉద్యోగులకు కనీస హెల్త్ కార్డులు లేకపోవడం, ప్రైవేట్ కాలేజీలలో ప్రభుత్వం ఇవ వ్వల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ 2021 నుండి ఈ రోజు వరకు పెండింగ్‌లో ఉన్నాయని ఈటల రాజేందర్ ఎద్దేవ చేసారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ అంటూ లేకుండ పోయిందని, ఏ కష్టం వచ్చిన.. కాంగ్రెస్ పార్టీని ప్రజల ముందు నిలదీసే పార్టీ ఒక్క భారతీయ జనతా పార్టీ ఒకటేనని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 15నెలలుగా మహిళలకు ఉచిత ప్రయాణం తప్ప, ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, 6గ్యారెంటీలు, 66హామీలు, 420 రకాల పనులు అంత రేవంత్ రెడ్డి ప్రభుత్వ మాటల గారడీ అని ఈటల రాజేందర్ దుమ్మెతిపోసారు. అనుభవం లేని సిఎం రేవంత్ రెడ్డి అయిదు సంవత్సరాలు ఒక ఎమ్మెల్యే పదవి, ఒక ఎంపి పదవి సక్కగా చేయకపోతివి.. ఒక్కసారి మంత్రి కాకపోతివి, ఆచారణకు అమోదయోగ్యం కానీ హామీలు ఇచ్చి, అబద్దాల పునాదులపై ప్రభుత్వాన్ని నడుపుతున్న రేవంత్ రెడ్డి, ఎప్పుడు పడిపోతాడో తెలియదని ఈటల రాజేందర్ అన్నారు. గత 15నెలలుగా ప్రజల సమస్యల మీద కొట్లాడుతున్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చివేత, మూసి ప్రక్షాళన పేరుతో కోట్లు కుళ్లగొట్టుట, లగిచెర్ల పేదల భూములు గుంజుకుంటున్న ప్రతి ప్రభుత్వ తప్పిదాలను ప్రజల ముందుకు దోషిగా నిలబెడుతున్నది బిజెపి పార్టీ అని ఈటల రాజేందర్ అన్నారు. ప్రతి ఒక్క ఓటర్ మరోసారి మోసపోకుండా పట్టభద్రులు, ఉద్యోగులు, బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఈటల రాజేందర్ విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, నియోజకవర్గ బిజెపి ఇంచార్జి మాడ గౌతమ్‌రెడ్డి, బిజెపి సీనయర్ నాయకులు పుప్పాల రఘు, మాజీ జెడ్పిటిసి శ్రీరాం శ్యాం, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సురేందర్‌రాజు, వేణుగోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కర్ణాకర్, శ్రీరాం శ్రీనివాస్, జీడి మల్లేష్, వలిగే సాంబరావు, పంజాల వెంకన్న గౌడ్, జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కంకణాల రమాదేవి, మాజీ వైస్ ఎంపిపి జ్యోస్నలతో పాటు నియోజకవర్గానికి చెందిన వందలాది మంది నేతలు, పట్టభద్రులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాజన్నకు పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ ప్రభాతవార్త:

ప్రసిద్ధిపుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభ మ య్యాయి. ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయం లోకి చేరుకున్న మంత్రికి, స్థానిక ఎమ్మెల్యే కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు, ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయంలో మంత్రి, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజరాజేశ్వర స్వామి ఎంతో మహిమగల దేవుడని పేర్కొన్నారు. వేములవాడ రాజన్న మా ఇంటి ఇలవేల్పు అని కొనియాడారు. ఆలయ గుడి చెరువు లో ఏర్పాటుచేసిన శివార్చన సాంస్క ృతిక కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. కళాకారుల ఆటపాటలను వేదికపై కూర్చుని తిలకించారు. జాతరకు ఒకరోజు ముందే స్వామివారికి పట్టు వస్త్రాలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్పించారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ

**-పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో శాంతి భద్రతలు సమర్థవంతంగా అమలు అయ్యేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పి తెలిపారు. జిల్లా లోనీ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను ఎస్పి స్వయంగా పరిశీలించి భద్రత పరంగా చేయవలిసిన ఏర్పాట్ల గురించి అదికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ .. "ప్రజాస్వామ్య వ్యవస్థను బలపరిచే ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ స్వేచ్ఛగా, పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో సాగేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ యొక్క ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 71 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 53 పట్టభద్రులు,18 ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పోలీస్ కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ ఎస్ ఆక్ట్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 200 మీటర్ల పరిధిలో ఆంక్షలు ఉంటాయని ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం అని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా తీవ్రంగా పరిగణిస్తాం అని తెలిపారు. ఎవరైనా ఎన్నికల నియమాలు ఉల్లంఘించినట్లు గమనించిన వెంటనే డైల్ 100 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఎస్పీ గారి మెట్ పల్లి సి.ఐ నిరంజన్ రెడ్డి , ఎస్.ఐ రాజు మరియు సిబ్బంది ఉన్నారు.

## పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికలను నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**చందుర్తి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:**

శాసనమండలి ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ పోలింగ్ సజావుగా జరిపేందుకు పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండాలని, సీసీ కెమెరాలు లేదా వెబ్ కాస్టింగ్ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ ల ను పంపిణీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వ ద్దఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను పర్యవేక్షణ చేసుకోవాలని 100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభా వితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ లో ఓటు హక్కు వినియోగిం చుకునేందుకు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్ , పాన్ కార్డు ఆధార్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, యూడి ఐడి, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు కోసం ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు, 12 గంటలకు, 2 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని అన్నారు. తాసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే చందుర్తిలో పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఏస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు.



